


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY









PUBLISHED FROM KURNOOL ఎడిటర్: అవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 12 జనవరి 2022 సంపుటి : 03 సంచిక : 134 పేజీలు : 4 వెల : రూ 3-00


# జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లకు శ్రీకారం



విజయవాడ , జనవరి 11, (న్యూస్ పల్స్) హామీలను వరుసగా నెరవేరుస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోకీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఉద్దేశించిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్స్ పథకానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. స్మార్ట్ టౌన్‌షిప్స్ వెబ్‌సైట్‌ను క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేదవాడికీ తనకంటూ ఒక సొంత ఇళ్లు ఉండాలన్నారు సీఎం జగన్. ఏ పేదవాడికి కూడా సొంతఇళ్లు లేని పరిస్థితి ఉండకూడదు అనే మంచి సంకల్పంతో ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు పేదలకు ఇప్పటికే పంపిణీ చేసినట్లుగా తెలిపారు. ఇందులో భాగంగా తొలిదశలో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణాలు మొదలయ్యాయన్నారు. సరసమైన ధరలకే మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్లు ఉండాలనే కలను సాకారం చేసేందుకే ఈ పథకం అని వెల్లడించారు. న్యాయపరంగా ఎలాంటి చిక్కులు లేని.. వివాదాలకు తావేలేని క్లియర్ టైటిల్స్‌తో పాటు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ప్లాటును అందించే ప్రయత్నమే ఈ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పథకం అని అన్నారుసంక్రాంతి పండగ వేళలో దీనికి శ్రీకారం చుడుతున్నాట్లుగా తెలిపారు. మూడు కేటగిరీలలో స్థలాలు కేటాయింపు.. ఎంఐజీ ?1 కింద 150 గజాలు, ఎంఐజీ ?2 కింద 200 గజాలు, ఎంఐజీ ?3 కింద 240 గజాలు ప్రతి లేఅవుట్‌లో ఏర్పాటు చేశామన్నారు.మొదటి దశలో అనంతపురంజిల్లా ధర్మవరం, గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు, వైయస్సార్ జిల్లా రాయచోటి, ప్రకాశం జిల్లా కందుకూరు, నెల్లూరు జిల్లా కావలి, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోనూ లేఅవుట్‌లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాట్లుగా వెల్లడించారు. ఈ 6 జిల్లాలే కాకుండా మిగిలిన అన్ని జిల్లాలతో పాటు ప్రతి నియోజవర్గంలో ఈ పథకం రాబోయే రోజుల్లో విస్తరిస్తుందన్నారు. కాబట్టి ప్రతినియోజకవర్గం కేంద్రంలో మధ్యతరగతి కుటుంబాలకు మంచి జరిగే పరిస్థితి ఉత్పన్నమవుతుందని వెల్లడించారు.ప్రతి లేఅవుట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు 10శాతం ప్లాట్లు 20 శాతం రిబేటుతో ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుంది. ఎక్కడా కూడా కులం, మతం, ప్రాంతంతో పాటు ఏ రాజకీయ పార్టీ అని కూడా చూడం. ఈ కాలనీల నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఎందుకంటే ఇవాళ మనం అభివృద్ధి చేస్తున్న కాలనీలు భవిష్యత్తులో పాడుబడిపోకూడదు.నిర్వహణకోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్లాట్ల ఓనర్ల అసోసియేషన్‌కు ఆ కార్పస్ ఫండ్ అప్పగిస్తాం. పట్టణాభివృద్ధిసంస్థలతో కలిసి వాటిని సంయుక్తంగా నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశాం. వీటన్నంటితో మంచి లేఅవుట్ రావాలని, మధ్యతరగతికుటుంబాలకు దీనివల్ల మంచి జరగాలని కోరుకుంటున్నట్లుగా సీఎం జగన్ తెలిపారు.మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో నివాస స్థలాలు (ప్లాట్లు) కేటాయించి వారి సొంతింటి కలను సాకారం చేస్తోంది వైఎస్ జగన్ ప్రభుత్వం. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మధ్య ఆదాయ వర్గాల(ఎంఐజీ)వారికి అనువైన ధరల్లో లిటిగేషన్లకు తావులేని స్థలాలు కేటాయిస్తున్న ప్రభుత్వం. రూ.18 లక్షల వరకు వార్షికాదాయం ఉన్న అర్హులైన కుటుంబాలు ఈ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీ సర్కార్ పేర్కొంది.నిర్దేశిత మొత్తాన్ని ఏడాది కాలంలో నాలుగు వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు ఉంటుంది. మొదటి దశలో అనంతపురం జిల్లా ధర్మవరం, గుంటూరు జిల్లా మంగళగిరి మండల పరిధిలోని నవులూరు, కడప జిల్లా రాయచోటి, ప్రకాశం జిల్లా కందుకూరు, నెల్లూరు జిల్లా కావలి, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు లేఅవుట్లలో అమలు చేస్తారు. నేటి నుంచి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.అగ్రిమెంటు చేసుకున్న నెలలోపు 30 శాతం, 6 నెలల్లోపు మరో 30 శాతం, 12 నెలలు లేదా రిజిస్ట్రేషన్ తేదీ లేదా రెండింటిలో ఏది ముందు అయితే ఆ తేదీలోపు అప్పటికి ఇంకా మిగిలిపోయిన 30 శాతం అమౌంట్ చెల్లిస్తే.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి వాళ్లకు ప్లాటు అప్పగిస్తారు. ఇలా వాయిదాల్లో కాకుండా ఒకేసారి మొత్తం అమౌంట్ ఇచ్చే వాళ్లకు 5 శాతం రాయితీ కూడా ఇస్తారు.

# కోవిడ్‌పై సీఎంలతో మోదీ సమావేశం 13న



న్యూఢిల్లీ: దేశంలో మరోసారి లాక్‌డౌన్ విధించే అవకాశాలున్నాయనే ఊహాగానాలు, ఆందోళనల నేపథ్యంలో ఈనెల 13న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. కోవిడ్ వేరియంట్ ఒమెక్రాన్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోనూ విస్తరిస్తుండటం, మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యలో దేశంలోని ప్రస్తుత పరిస్థితిని ప్రధాని ఈ సమావేశంలో సమీక్షిస్తారు. 2020లో కోవిడ్ మహమ్మారి చెలరేగినప్పటి నుంచి ముఖ్యమంత్రులతో ప్రధాని పలువార్లు సమావేశాలు జరిపారు.కాగా, మరోసారి దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం, కొన్ని చోట్ల వారాంతపు కర్ఫ్యూలు, రాత్రి కర్ఫ్యూలు, ఆంక్షలు కఠినతరం చేస్తుండటంతో మళ్లీ దేశవ్యాప్త లాక్‌డౌన్ తప్పకపోవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. లాక్‌డౌన్ విధిస్తే ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న ఆర్థిక వ్యవస్థకు మరోసారి దెబ్బ తగిలే అవకాశాలుంటాయని అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ గత ఆదివారంనాడు దేశంలో కోవిడ్ పరిస్థితిని ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు. ఆరోగ్య మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు మిషన్ మోడ్‌లో వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను మరింత వేగవంతం చేయాలని ప్రధాని ఈ సందర్భంగా సూచించారు.

# రైతుల చావులు దొరకళ్లకు కనపడవు: షర్మిల

హైదరాబాద్: తెలంగాణలో రైతుల ఆత్మహత్యలపై వైఎస్సార్‌టీపీ అధినేత్రి ట్విటర్ వేదికగా స్పందించారు. రైతులు ఆత్మహత్యలు కనపడవు కానీ.. రైతు బంధు కోసం వారోత్సవాలా? అని ప్రశ్నించారు. "ఈరోజు పోడెం కృష్ణ కడుపులో పురుగుల మందు చేరింది. గన్యానాయక్ మెడకు ఉరితాడు పడ్డది. రోజుకు ఇద్దరు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు.. రైతుల చావులు కండ్లకు కనపడవు దొరకి. దొరగారి మెప్పుకోసం రైతు బంధు వారోత్సవాలా? మీరు జరుపుకొనేది రైతు బంధు వారోత్సవాలు కాదు, రైతు చావుల వారోత్సవాలు" అని షర్మిల ట్వీట్‌లో విమర్శించారు.



# సీఎం జగన్‌కు విశాఖ శ్రీ శారదాపీఠం ఆహ్వానం

అమరావతి: విశాఖ శారదా పీఠం వార్షిక మహోత్సవాలు ఫిబ్రవరి 7 నుంచి 11వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి ఇవాళ ఏపీ సీఎం జగన్ ను కలిశారు. తాడేపల్లిలోని సీఎం నివాసానికి విచ్చేసిన స్వాత్మానందేంద్ర జగన్ కు శారదా పీఠం తరఫున ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేకాదు సీఎం జగన్ కు శాలువా కప్పి వేదాశీర్వచనం అందించారు. కాగా, స్వామి స్వాత్మానందేంద్రతో పాటు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కూడా సీఎంను కలిశారు.



# భారత అమ్ములపొదలో మరో బ్రహ్మాస్త్రం

## సముద్రతల బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మిస్సైల్ పరీక్ష విజయవంతం



విశాఖ: భారత్ అమ్ములపొదిలో బ్రహ్మాస్త్రం అనదగ్గ బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ను మరోసారి విజయవంతంగా పరీక్షించారు. తాజాగా పరీక్షించిన క్షిపణి సముద్రతల పోరాటానికి సంబంధించినది. సముద్రతలం నుంచి సముద్రతలంపైకి ప్రయోగించే వీలున్న ఈ బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మిస్సైల్ ను పశ్చిమ తీరంలో ఐఎన్ఎస్ విశాఖపట్నం నౌక నుంచి ప్రయోగించారు. సముద్రంలో ఉన్న లక్షిత నౌకను ఈ క్షిపణి తుత్తునియలు చేసింది. బ్రహ్మోస్ క్షిపణి నావికాదళ వెర్షన్ విజయవంతం కావడం పట్ల డీఆర్డీవో (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్) శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణిని భారత, రష్యా శాస్త్రవేత్తలు సంయుక్తంగా అభివృద్ధి చేయడం తెలిసిందే. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మిసైళ్లలో ఇది కూడా ఒకటి. ఇందులో అత్యంత శక్తిమంతమైన రామ్ జెట్ మోటార్లు ఉంటాయి. బ్రహ్మోస్ విశిష్టత ఏంటంటే రాడార్లకు దొరకని రీతిలో భూమికి కేవలం 5 మీటర్ల ఎత్తులోనూ ప్రయాణించగలదు. గరిష్ఠంగా 15 వేల మీటర్ల ఎత్తులోనూ దూసుకెళ్లగలదు. 3.0 మాక్ స్పీడుతో ప్రయాణించే బ్రహ్మోస్ కు భూతల, గగనతల, సముద్రతల వెర్షన్ల డిజైన్ లో స్వల్ప మార్పులు చేశారు. దీన్ని జలాంతర్గాముల నుంచి కూడా ప్రయోగించే వీలుంది. దీనికి సంప్రదాయిక లేదా అణు వార్ హెడ్ అనుసంధానం చేయొచ్చు. అణు వార్ హెడ్ తో బ్రహ్మోస్ సృష్టించే ఉత్పాతం అంచనాలకు అందనిదని రక్షణ రంగ నిపుణులు చెబుతుంటారు.

# ఏపీ నైట్ కర్ఫ్యూ అమలులో మార్పు, మళ్లీ ఎప్పటి నుంచి అంటే?



అమరావతి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో నైట్ కర్ఫ్యూ అమలులో ఏపీ ప్రభుత్వం మార్పు చేసింది. సంక్రాంతి తర్వాత నైట్ కర్ఫ్యూ అమలు కానుంది. ఈ నెల 18 నుంచి రాత్రి కర్ఫ్యూ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కర్ఫ్యూపై ఇచ్చిన ఉత్తర్వుల్లో? ప్రభుత్వం సవరణ చేసింది. పండగ సమయంలో పట్టణాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పల్లెలకు తరలివస్తుండటంతో వారికి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో కర్ఫ్యూ అమలును వాయిదా వేసినట్లు మంత్రి ఆళ్ల నాని తెలిపారు.థర్డ్ వేవ్ వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు మాస్క్‌లు ధరించకపోతే రూ.100 జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కట్టడిలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని మంత్రి ఆళ్ల నాని కోరారు.

# ప్రపంచదేశాలను వణికిస్తోన్న ఒమిక్రాన్..

## అమెరికాలో ఒక్కరోజే 11లక్షల కేసులు!

## ఐరోపా దేశాల్లో భారీగా పెరిగిన ఆస్పత్రి చేరికలు





వాషింగ్టన్: ఆందోళనకర వేరియంట్ ఒమిక్రాన్‌తో ప్రపంచ దేశాలు వణికిపోతున్నాయి.ఇప్పటికే దాదాపు అన్ని దేశాలకు వ్యాపించిన ఈ వేరియంట్‌తో ఆయా దేశాలు కొత్త వేవ్‌లను చవిచూస్తున్నాయి. దీంతో జనవరి తొలివారంలోనే కోటి కేసులు నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అధిక మ్యుటేషన్లు, రోగనిరోధక రక్షణ నుంచి తప్పించుకునే సామర్థ్యం, శ్వాసకోశ దిగువ భాగంలో ప్రతిరూపాలు ఎక్కువగా ఉండడం వల్లే వైరస్ ఉద్ధృతికి ప్రధాన కారణాలుగా గుర్తించినట్లు ఇటీవలే తెలిపింది. ప్రస్తుతానికి ఈ వేరియంట్ వల్ల స్వల్ప లక్షణాలే కనిపించడం ఊరట కలిగించే విషయమైనప్పటికీ ఆస్పత్రి చేరికలు పెరగడం ఆందోళనకరమని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వైరస్ కట్టడికి అన్ని దేశాలు ముమ్మర చర్యలు చేపట్టాలని సూచించింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు 31కోట్ల మందిలో కొవిడ్-19 బయటపడినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

అమెరికాలో ఒక్కరోజే 11లక్షల కేసులు.. కొవిడ్ కేసులతో దాటికి అగ్రరాజ్యం అమెరికా వణికిపోతోంది. నిత్యం రికార్డుస్థాయిలో కొవిడ్ కేసులు బయటపడుతున్నాయి. తాజాగా సోమవారం ఒక్కరోజే అమెరికాలో 11లక్షల కేసులు వెలుగు చూశాయి. అంతకుముందు జనవరి 3న ఒకేరోజు 10లక్షల కేసులు బయటపడ్డాయి. తాజాగా ఆస్పత్రి చేరికలు కూడా భారీగా నమోదయ్యాయి. ఒకేరోజు లక్షా 35వేల మంది ఆస్పత్రిలో చేరినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. రోజువారీ కేసుల్లో ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలోనూ ఈ తరహా కేసులు నమోదు కాలేదు. వాషింగ్టన్ డీసీ, విస్కాన్‌సిన్, వర్జీనియా, డెలావేర్, ఇలినోయిస్, మేరీల్యాండ్, మిస్సోరి, పెన్సిల్వేనియాతోపాటు పలు రాష్ట్రాల్లో ఆస్పత్రి చేరికలు అధికంగా ఉన్నాయి.

# ప్రజలు ఎలా పోతె మనకేంటి..దోచుకుందామనే విధంగా వైసీపీ పాలన

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ జనవరి 11 ప్రజలు ఎలా పోయినా.. మనం దోచుకుందామనే విధంగా వైసీపీ పాలన సాగుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ఆదాయాన్ని పతనావస్థకు చేర్చారని విమర్శించారు. డ్వాక్రా మహిళలు, విద్యార్థులకు ఇవ్వాల్సిన సొమ్ములను కూడా వెనక్కి లాక్కున్నారని మండిప డ్డారు. జగన్మోహన్ రెడ్డి దిగుతారా.. ధరలు తగ్గిస్తా రా అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. సంక్రాంతి పండుగ సమయంలో కనీసం పప్పులు కూడా వండలేని స్థితిలో పేదలు ఉన్నారన్నారు. చంద్రబాబు గతంలో ప్రత్యేకంగా పండుగలకు కానుకలు ఇచ్చారని దేవినేని ఉమా గుర్తుచేశారు.



# సంపాదకీయం

బుధవారం 12 జనవరి 2022

## ఆరోగ్యం నినాదం కాదు.. విధానం కావాలి

కోవిడ్ వచ్చిన తరువాత కూడా మనదేశ ప్రజలకి ఇది మనదేశం లో సమగ్ర ఆరోగ్యవిధనమంటూ ప్రకటించిన దాఖలాలు లేవు అనే చెప్పాలి. 2019 లో వచ్చిన ఉపద్రవం నుంచి మనం నేర్చుకున్న గుణపా టాలు ఏమిటి ? తీవ్రంగా తరుముకొస్తున్న వైరస్ ను గుర్తించడం వాటికి తగ్గట్టుగా మనం యుద్ధానికి ఎలా సన్నద్ధం కాగలం ఎక్కడ నుంచి వచ్చిన్నా యుద్ధం చేయాలంటే మనకంటూ యుద్ధనీతి ఉండాలి కదా ? అసలు ఏ పద్దతిలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలనే ప్రయత్నం చేస్తున్నారో అర్ధం కాని ప్రభుత్వాలు పాలించడం గమనార్హం. ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశామన్న ప్రకటన లు తప్ప ఆచరణ సాధ్యం కాలేదు. నేటికీ సగటు గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, ఆర్ధికంగా వెనక పడ్డ జిల్లాలు రాష్ట్రాలలో ప్రస్తుతం ప్రజల ఆరోగ్య ఎలా ఉంది వాళ్ళ అవసరాలు, నిధుల కేటాయింపు జరిగిన దాఖలాలు ఎక్కడా లేదు. పట్టణ ప్రాంతాలలో కార్పోరేట్ ఆసుపత్రుల లో వైద్యం పేదలకి అందని ద్రాక్ష, ప్రభుత్వ ఆసుపత్రుల లో సౌకర్యాలు లేక రోగిని వెక్కి రిస్తాయి. రోగికి వైద్యుడికి సంబంధం లేనట్టుగా ఉంటుంది. తాను చెప్పిదే వేదం అన్నట్లుగా తాను చేసిందే వైద్యం అన్న చందం గా సాగిపోతోంది. అసలు రోగి సమస్య ఏమిటి ఏ వైద్యం చేస్తున్నారు, చికిత్స తరువాత రోగి స్థితి ఏ మిటి అన్నదే ప్రశ్న? నిండు గర్భిణి వచ్చినా నొప్పులు పడుతున్న తమకు పట్ట దన్నట్లు జిల్లా ఆసుపత్రి కి తీసుకు పోవాలని సూచిస్తారు, జిల్లా ఆసుపత్రికి వెళితే బెడ్లు లేవని వేరే ఆసుపత్రికి తీసుకు పోవాలని సూచిస్తారు. అలా నొప్పులు పడుతున్న సగటు గర్భిణి అన్నీ తిరిగే లోపు పిల్లాడిని కానీ చనిపోతుంది. లేదా పుట్టిన పిల్లవాడు పిల్ల చనిపోతుంది లోపం ఎక్కడా ఉంది సమస్యలు వచ్చినా తెలిసినా ప్రతినిధులు ఆరోగ్యా అధికారులు చర్యలు చేపట్టరు. అక్కడ వైద్యుల దారి వారిదే రోగుల దారి వారిదే అన్నట్లు ఉటుంది. గ్రామీణ అజెన్సీ లలో పరిస్థితి మరీ దారుణం. సమయానికి వైద్యులు రారు మందులూ ఉండవు. ముఖ్యంగా సీజన్ వస్తున్న దోమతెరలు ఇవ్వరు. మందులూ ఉండవు. గట్టిగా రోడ్డు ప్రమాదాలు జరిగిన అత్యవసర వైద్యం లేదా శస్త్ర చికిత్స చేయడానికి వైద్యులు ఉండరు. కనీసం పురుడు పోయడానికి డాక్టర్స్ ఉండరు. అక్కడ ఆరోగ్య కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవని ఒక ఆరోగ్య కేంద్రానికి ఒకే డాక్టర్ ఉన్నాడని. కనీసం మందులు కూడా లేవని కేంద్రానికి నివేదిక ఇచ్చినా చేసింది లేదు. ప్యాం డమిక్ తరువాత అయినా కనీస సౌకర్యాలు కల్పించక పోవడం పై సర్వాత్రా విమర్శలు వస్తున్నాయి. కార్పోరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆరోగ్య సేవలు మాటలకే పరిమిత మయ్యాయి. అటు ప్రభుత్వ ఆసుపత్రికి పోలేకఅన్న ప్రశ్నలు అడిగితే ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవు ఇతరులతో పోలిస్తే మేము చేసిందే కరెక్ట్ అని చెప్పుకుంటూ వేరొకరితో పోల్చుకుంటూ బతికేస్తారు. మీ సమర్ధతకు నిదర్శనాలు ఇవే వీటి గురించి ఒక్కసారి చూద్దాం. దేశంలో కోవిడ్ కేసులు త్వరిత గతిన పెరుగుతున్నాయి. వీటి విస్తరణను నియంత్రించడానికి మీ ప్రణాళిక ఏమిటి కేవలం కొన్ని నిబందనలు అమలు చేస్తే చాలా? ఒమేక్రాన్ నియంత్రించే యాంటి బాడీలు లను శాస్త్రజ్ఞులు గుర్తించారు అవి వాటి ఫలితాలు ఎప్పటికి అందేను. ఎప్పటికి అందుబాటులోకి వస్తాయి అన్నది ఇంకా పూర్తిగా చెప్పలేని స్థితి. కోవిడ్ ను యంత్రించడానికి మేమే వ్యాక్సిన్ కనుక్కోనాం అని చెప్పుకున్నాం ఎనిమిది వ్యాక్సిన్లు నాలుగు చికిత్సలు గా సాగుతుంది. మహారాష్ట్రా, దిల్లో లో అప్పుడు కోవిడ్ ఇప్పుడు ఓమిక్రాన్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి మరి ఎక్కడ లోపాలు ఉన్నాయి ఎప్పుడు ముందుగా నమోదు అయ్యేది పెద్దసంఖ్యలో బాదితులు ఉండేది పెద్దనగారాల లోనేనా అంటే ఆర్ధికంగా దెబ్బతీయడానికి ఏదైనా కుట్ర లేదుకదా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారా అన్న అనుమానం వస్తోంది. నియంత్రణ లోపమ నిఘా లోపమా చెప్పాలి. పోస్ట్ కోవిడ్ తరువాత అనారోగ్యాన్ని నియంత్రించడం కష్టంగా ఒక సవాల్ గా మారింది. అసలు ఈ సమస్యకు ఇదే చికిత్స అని నిర్దిష్టంగా చెప్పలేని వైద్యులు శాస్త్రజ్ఞులు ఉన్నారు. 695 ఆసుపత్రులు క్లినిక్లు రైల్వే స్ కు సాఫ్ట్ వేర్ ను అనుసంధానం చేసారు. అక్కడితో ఆపని పూర్తి అయిపొయింది. కోవిడ్ చికిత్సకు నాట్కో ఫార్మా మోల్ నుపిరావిడ్ క్యాప్సుల్ ను సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ 16. 67 కోట్లు వినియోగించని వ్యక్సిన్ల నేటికీ అందుబాటులో ఉన్నాయి వీటిని వినియోగించే విషయంలో ప్రభుత్వం ఏమిచేయాలని అనుకుంటుంది. కోవాక్సిన్ తీసుకున్న వారు కోవి షీల్డ్ బెటర్ బూస్టర్ గా పేర్కొన్నారు డాక్టర్ షాహీద్ జమీల్ వైరాలజిస్ట్ టెక్నాలజీ వృద్ధి సాధించారు. గుర్గాం ఆసుపత్రిలో కోవిడ్ రోగులకి 25% బెడ్స్ కావాలంటూ డిమాండ్ చేసారు. మీరట్ లో సర్జరీ తరువాత 27 మందికి కంటి చూపు కోల్పోయారు. అంటే చికిత్స లో లోపమా అంత పెద్దమోతం లో కంటి చూపు పోయిన వారికి అంధత్వం ప్రసాదించిన ఘనకర్యానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి. కార్బి వ్యాక్స్ బూస్టర్ గా క్లినికల్ ట్రైల్స్ నడుస్తున్నాయి. అసలు ఒమేక్రాన్ ను ఎదుర్కోగలిగిన సమార్ధవంత మైన వ్యాక్సిన్లు లేవాకోవేక్సిన్ కు ప్రత్యామ్నాయం లేదా లేదా ఇతర కంపెనీలు ఉత్పత్తి చేయడం సాధ్యం కావడం లేదా. కోవిడ్ వ్యాక్సిన్ విధానం డోసుల విషయం లో జాగ్రత లేదా సంరక్షణ బద్రత అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోందా. యు ఎస్ భారత్ సంయుక్తంగా ఆరోగ్య రంగం లో కృషి చేయాల్సి ఉ ంది. డొమెస్టిక్ ఫార్మా కంపెనీలు మేర్క్స్ కోవిడ్ పిల్ ఉత్పత్తి కి సిద్ధమయ్యాయి. కోవిడ్ తో మనం కలిసి సహజీవనం చేయాల్సిందే. అని డబ్ల్యు హెచ్ ఓ చేసిన ప్రకటన వాస్తవనేనా. కోవిడ్ 19 మిగిల్చిన భయంకరమైన అనుభవం తో నైనా మనం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వక తప్పదు. కోవిడ్ ను ఎదుర్కోడానికి మరిన్ని వ్యక్సిన్ల పై పరిశోదనలు సాగాలని త్వరిత గతిన వైరస్ అంతానికి పరిశోదనలు సాగించాల్సిన అవసరం ఉంది. ఆదిశగా ప్రయాత్నం సాగిస్తారని ఆశిద్దాం. న్యూట్రిషియన్, సంబందిత అనారోగ్యం, కిడ్నీ రోగులకు, ఫ్రీ కాప్సియా, గర్భిణీ స్త్రీలు ఇతర హైపర్ టేన్సివ్ డిజాస్టర్. వంటి సమస్యలు. ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, శస్త్ర చికిత్స సమస్య కు సరైన నూతన విధానం ప్రజలకు చౌకైన మెరుగైన ఉచిత వైద్య విధానం అందుబాటులోకి రావాలని ఆశిద్దాం. అందుకే ఎ ప్రభుత్వమైనా రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకుని సామాగ్ర ఆరోగ్య విధానం తో ప్రజలముందుకు రావాలని ఆశిద్దాం.

# 13న నర్సాపురానికి రఘురాముడు..?

ఏలూరు, జనవరి 11, (న్యూస్ పల్స్)ఎంపీ రఘురామ కృష్ణరాజు. త్వరలోనే ఆయన మాజీ కానున్నారు. ఆ తర్వాత మళ్లీ ఎంపీ అవుతారా లేదా అనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఆయన గెలిచినా సంచలనమే.. ఓడినా సంచలనమే. అందుకే రఘురామ కేంద్రంగా ఏపీ, వైసీపీ పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. వైసీపీకి, జగన్‌కు ఫిబ్రవరి 5 వరకూ టైమ్ ఇచ్చారు రఘురామ. ఆలోగా తనపై అనర్హత వేటు వేయించాలని సవాల్ చేశారు. లేదంటే, తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని మరోసారి తేల్చి చెప్పేశారు. తగ్గేదేలే. రఘురామ అసలేమాత్రం తగ్గేదే లే అంటున్నారు. సంక్రాంతికి నర్సాపురం వస్తున్నా.. రెండు రోజులు అక్కడే ఉంటున్నా.. అంటూ జగన్ ప్రభుత్వాన్ని కవ్వించారు ఆ పార్టీ ఎంపీ. గతంలో ఆయన్ను ఏపీ సీఐడీ కస్టడీ ఎపిసోడ్ తర్వాత చాన్నాళ్ల పాటు ఢిల్లీకే పరిమితం అయ్యారు. ఇటీవలే తిరుపతిలో అమరావతి రైతుల సభ సందర్భంగా మళ్లీ ఏపీలో అడుగుపెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. ఈ నెల 13న తన సొంత ప్రాంతం నర్సాపురం వెళ్తున్నారు. సంక్రాంతి అక్కడే జరుపుకోనున్నారు. ఈ విషయం ఆయనే చెప్పారు. పరోక్షంగా, దమ్ముంటే ఇప్పుడు టచ్ చేసి చూడండంటూ జగన్ సర్కారుకు రఘురామ ఈ విధంగా సంక్రాంతి సవాల్ చేశారంటున్నారు. రఘురామ నర్సాపురం వెళు ్తుండటంతో.. ఆయన పక్కా రాజీనామా చేయబోతున్నారని తేలిపోతోంది. ఆయనవి ఉత్తుత్తి బెదిరింపులు కావని.. జగన్‌కు ఎన్నికల పరీక్ష పెట్టేందుకు, అమరావతి ప్రజాకాంక్షను బలంగా చాటేందుకు సిద్ధమై పోయారని తెలుస్తోంది. కుదిరితే మీరే అనర్హత వేటు వేసుకోండి.. లేదంటే నేనే రాజీనామా చేసి పారేస్తా.. అంటున్న రఘురామ ధైర్యాన్ని ఒప్పుకోవాల్సిందే.. అంటున్నారు. ఇంతకీ రఘురామకు ఎందుకంత ధీమా? అంటే అమరావతే తనకు శ్రీరామరక్ష అని భావిస్తున్నారు. అమరావతి విషయంలో జగన్ తీవ్ర అన్యాయానికి పాల్పడ్డారని చెప్పేందుకే.. తాను ఓడిపోయినా పర్వాలేదు.. అమరావతి ఆకాంక్షను బలంగా చాటాలని.. అమరావతినే ఎజెండాగా ఉప ఎన్నికలకు వెళ్లాలని రఘురామ ఫిక్స్ అయ్యారు. తాను భారీ మెజారిటీతో గెలుస్తాననే నమ్మకం ఉందని.. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఆయన చెబుతున్నారు. తాను గెలిస్తే మాత్రం సీఎం జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గెలుపుపై రఘురామ అంత కాన్ఫిడెంట్‌గా ఉండటం మామూలు విషయమేమీ కాదు. ఇటీవల వరుస ఎన్నికల్లో వైసీపీ భారీగా గెలిచినా.. అది బలుపు కాదు వాపు అని.. అక్రమాలు, తాయిలాలు, బెదిరింపులతో గెలిచారని అందరికీ తెలుసంటున్నారు. ప్రజల్లో జగన్‌పై, వైసీపీపై తీవ్ర వ్యతిరేకత ఉందని రఘురామ గట్టిగా నమ్ముతున్నారు. ఓటీఎస్, పీఆర్సీ, అమ్మ ఒడి, ఈబీసీ నేస్తం వాయిదా, ఇసుక ధరలు, నిరుద్యోగం.. ఇలా అనేక అంశాల్లో ప్రజలు వైసీపీపై రగిలిపోతున్నారు. సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఆ అవకాశం తానే కావాలని.. నర్సాపురం ఉ ప ఎన్నికతో జగన్‌కు బుద్ధి చెప్పాలనేది రఘురామ ఆలోచనగా తెలుస్తోంది. అందుకే, తాను ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచి.. పార్టీలకు అతీతంగా అంతా తనకు మద్దతు ఇచ్చేలా చూసుకొని.. అమరావతిపై ప్రజాభిప్రాయం కోసమే నర్సాపురం ఉపఎన్నిక అనేలా ప్రజలను కూడగట్టి.. జగన్‌కు దిమ్మతిరిగేలా దెబ్బకొట్టేందుకే రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించబోతున్నారని అంటున్నారు.

# వైసీపీకి ఫేవర్ గా ఆర్జీవీ

విజయవాడ, జనవరి 11, (న్యూస్ పల్స్)రామ్‌గోపాల్‌వర్మ. పక్కా వైసీపీ మనిషి. జగన్‌కు బాహాటంగానే సపోర్ట్ చేస్తారు. చంద్రబాబును బహిరంగంగానే కించపరుస్తారు. లేటెస్ట్‌గా ఏపీలో సినిమా టికెట్ల వివాదంలోనూ వర్మ తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు. జగన్ అంటే ఇప్పటికీ అభిమానం అంటూనే.. మంత్రి పేర్ని నానితో డైలాగ్ వార్‌కు దిగారు. వారిద్దరి ఎపిసోడ్‌లో మిగతా గొంతుకలన్నీ మూగబోయాయి. ఆర్జీవీనే టాలీవుడ్ ప్రతినిధిగా మార్చేశాయి. కానీ, ఆయన మాత్రం తాను సింగిల్.. తన వెనుక ఎవరూ లేరని చెబుతున్నారు. ఇక గన్నవరం ఎయిర్‌పోర్టులో వర్మకు ఇచ్చిన వెల్‌కమ్ మామూలుగా లేదు. పదిమందికి పైగా పోలీసుల రక్షణ మధ్య ఆర్జీవీని పేర్ని నాని దగ్గరికి తీసుకెళ్లారు. ఇంతకీ, వర్మకు అంతగా పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆయనకెవరైనా వార్నింగ్ ఇచ్చారా? లేక, ఈయన ఎవరినైనా బెదిరించారా? లేదే. మరి, ప్రభుత్వం వర్మ విషయంలో అంత ఓవర్ రియాక్షన్ ఎందుకనేది ఓ ప్రశ్న. వర్మ ఇండస్ట్రీ ప్రతినిధి కాదు. పరిశ్రమ తరఫున మాట్లాడటం లేదు. అవన్నీ తన వ్యక్తిగత అభిప్రాయాలేనని చెబుతున్నారు. అలాంటిది, ఆర్జీవీతో మంత్రి పేర్ని నాని చర్చలు జరిపితే ప్రయోజనం ఏముంటుంది? తమ పార్టీ సానుభూతిపరుడే కాబట్టి వర్మను ముందుంచి.. ఆయనతో మాట్లాడించి.. చేతులు కాలాక ఈ ఎపిసోడ్‌పై ఆకులు పట్టుకోవాలనేది ప్రభుత్వ ప్లాన్‌గా కనిపిస్తోందంటున్నారు. సినిమా టికెట్ల తగ్గింపు వ్యవహారంలో ఇప్పటికే ప్రభుత్వం పూర్తిగా పరువు పోగొట్టుకుంది. 5 రూపాయలకే సినిమా టికెట్‌తో దారుణ రూల్స్ తీసుకొచ్చింది. ఏపీలో 240 థియేటర్లు మూతపడ్డాయి. పరిశ్రమ వర్గాలన్నీ జగన్‌ను విలన్‌గా చూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వెనక్కి తగ్గితే పరువంతా పోతుంది. కానీ, వెనక్కి తగ్గక తప్పని దుస్థితి. అందుకే, ఏ చిరంజీవినో, దిల్ రాజునో, రాఘవేంద్రరావునో అడిగితే తగ్గించకుండా.. తమ వాడైన, తమ మనిషైన ఆర్జీవీని రంగంలోకి దింపారంటున్నారు.

పక్కా స్క్రిప్ట్ ప్రకారమే వర్మ యాక్షన్ చేస్తుంటే.. పేర్ని నాని రియాక్షన్ ఇస్తున్నారని అనుమానిస్తున్నారు. వర్మకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న రాచమర్యాదలు చూస్తుంటే ఆ విషయం మరింత కన్ఫామ్ అవుతోంది. ఆర్జీవీకి ఎయిర్‌పోర్టులో పోలీస్ సెక్యూరిటీ మధ్య వెల్‌కమ్ చెప్పడం.. పేర్ని నానితో మీటింగ్‌లో స్పెషల్ గెస్ట్‌కు పార్టీ ఇచ్చినట్టు రొయ్యల కూర, మటన్, చికెన్, ఫ్లైయిన్ బిర్యానీతో విందు భోజనం ఏర్పాటు చేయడం (వోడ్కా ఇచ్చారో లేదో తెలీదు) చూస్తుంటే.. దొందు దొందేనా అనే డౌట్ రాకమానదు. వర్మ ప్రభుత్వాన్ని ఒప్పించినట్టు చేయడం.. ఆ తర్వాత ఆర్జీవీ సూచనలకు సర్కారు ఓకే అనడం.. అలా టికెట్ ధరల తగ్గింపుతో కలిగిన డ్యామేజీకి.. రామ్‌గోపాల్‌వర్మ డైరెక్షన్‌లో శుభం పలికేలా స్క్రీన్‌ప్లే రచించారని అంటున్నారు.

# ఆంధ్ర హుజూరాబాద్ గా నర్సాపురం

ఏలూరు, జనవరి 11, (న్యూస్ పల్స్)తెలంగాణలో హుజూరాబాద్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చి వేసింది. అధికార తెరాస ఆత్మ రక్షణలో పడింది. చివరకు నిన్న మొన్నటి వరకు గడ్డిపోచ కన్నా హీనంగా చూసిన వామపక్షాలను శరణు వేడే స్థితికి అధికార పార్టీ అహంకారం దిగి వచ్చింది. మండలి ఎన్నికల్లో, పార్టీ నాయకత్వాన్ని ధిక్కరించి, స్వతంత్ర అభ్యర్ధిగా బరిలో దిగిన మాజీ మేయర్ రవీందర్ సింగ్ ను స్వయంగా ముఖ్యమంత్రి బుజ్జగించి వెనక్కి తెచ్చుకున్నారు. అందుకే హుజూరాబాద్ ఎఫెక్ట్ కు ఇంతకంటే వేరే ఉ దాహరణ అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పుడు ఏపీలోనూ అదే జరగబోతోందా, అంటే, అవుననే అంటున్నారు విశ్లేషకులు. ఇక్కడ హుజూరాబాద్ అయితే, అక్కడ నరసాపురం. ఇక్కడ ఈటల రాజేందర్ అయితే అక్కడ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు. ఇక్కడ రెబెల్ ఎమ్మెల్యే అయితే అక్కడ రెబెల్ ఎంపీ మిగిలినదంతా సేమ్ టూ సేమ్ అంటున్నారు. ఇంచుమించుగా రెండేళ్లకు పైగా, అధికార పార్టీని ప్రతి రోజూ ‘రచ్చ బండ’ కు ఈడుస్తున్న నరసాపురం వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు, ఇప్పుడు సొంత పార్టీపై ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటించారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో తాడోపేడో తేల్చుకునేందుకు ఆయన సిద్దమయ్యారు. అంతే కాదు అదేదో సినిమాలో బాలయ్య బాబు స్పాట్ నువ్వు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే, అంటూ సవాలు విసిరిన స్టైల్లో, తనపైన అనర్హత వేటు వేయించటానికి ఎంత సమయం కావాలో చెప్పాలంటూ అధికార పార్టీకి రెబల్ ఎంపీ సవాలు విసిరారు .అందుకు ఆయనే వైసీపీ నాయకత్వానికి వారం రోజులు గడువిచ్చారు. అప్పటికీ మీతో కాకపోతే, నేనే రాజీనామా చేస్తా... ఉ పఎన్నికల్లో అదే నియోజక వర్గం నుంచి పోటీ చేస్తా .. అని ప్రకటించారు. అందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. రెండు సంవత్సరాల తర్వాత, పండక్కి సొంత నియోజకవర్గానికి వస్తున్న ఆయన అక్కడి నుంచే రాజీనామా లేఖను లోక్ సభ స్పీకర్ కు పంపేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. అయితే వైసీపీ నాయకులు ఆయన విసిరిన సవాలును స్వీకరించలేదు. రఘురామ కృష్ణం రాజును తాము అంత సీరియస్ గా తీసుకోవడం లేదని తమ అసమర్ధతను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనరాయణ డొల్లతనం బయట పెట్టుకున్నారు. అదలా ఉంటే, రఘురామకృష్ణం రాజు, తాను రాజీనామా చేయడం ఖాయమని మరోమారు స్పష్టం చేశారు. అంతే కాదు, ఉప ఎన్నికల్లో నరసాపురం నుంచే తిరిగి పోటీ చేసి గెలుస్తానని ధీమా వ్యక్త పరుస్తున్నారు. అంతే కాదు, నియోజక వర్గంలో తమ గెలుపుతో పాటుగా రేపటి ఎన్నికల్లో వైసీపీ ఓటమికి అవసరమైన విధంగా రఘురామ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఆయన ఆదరూ అనుకుంటున్నట్లుగా బీజేపీలో అయితే చేరడం లేదు..అందరి వాడుగా ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని,ఆయన నిర్ణయానికి వచ్చారు. నిజానికి ఆయన బీజేపి తీర్ధం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. అందుకు బీజేపీ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అయితే రాష్ట్రంలో నెలకొన్ని రాజకీయ పరిస్థితులో ఆయన స్వతంత్ర అభ్యర్ధిగానే పోటీ చేయాలని, స్వతంత్ర అభ్యర్ధిగా పోటీచేస్తే ఉమ్మడి శత్రువు, వైసీపీని ఓడించడం సులభమవుతుందని, తెలుగు దేశం, జనసేన సూచించిన నేపధ్యంలో ఆయన స్వతంత్ర అభ్యర్ధిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. తిరుపతిలో అమరావతికి మద్దతుగా జరిగిన సభకు ముందే ఈ నిర్ణయానికి వ్యూహం సిద్ధమయినట్లు తెలుస్తోంది. అమిత్ షా తిరుపతి పర్యటన సందర్భంగా, అమరావతి రైతుల పాదయాత్రలో బీజేపీ నాయకులు పాల్గొనాలని ఆదేశించింది, మొదలు బీజేపీ నాయకత్వం కనుసన్నల్లో భారీ కసరత్తు జరిగనట్లు సమాచారం. ఉప ఎన్నికలో అమరావతి అంశం ప్రధాన అస్త్రంగా బరిలోకి దిగటం ద్వారా..అమరావతికి మద్దతిస్తున్న పార్టీలు రఘురామకు మద్దతిచ్చేలా తెర వెనుక రాజకీయం నడుస్తోంది. బీజేపీ - జనసేన - బీజేపీ మద్దతుతో రఘురామను గెలిపించాలనేది ప్రస్తుత వ్యూహంగా ఉందని అంటున్నారు. మరోవైపు నర్సాపురంలో రాజకీయ, సామాజిక సమీకరణాలు కూడా, ప్రయోగానికి అనుకూలంగా ఉన్నాయని అంటున్నారు. నియోజక వర్గంలో మొత్తం 12 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. అందులో 2014, 2019 రెండు సార్లు వైసీపీకి నాలుగు నుంచి ఐదు లక్షల ఓట్లు వచ్చాయి. అదే సమయంలో బీజేపీ ఇక్కడ రెండు సార్లు గెలిచింది. 1999లో కృష్ణంరాజు, 2014లో గోకరాజు గంగరాజు బీజేపీ అభ్యర్ధులుగా గెలిచారు. అలాగే, 2009 లో ప్రజారాజ్యం అభ్యర్ధికి 2.67 లక్షలు, 2019లో జనసేన అభ్యర్ధి నాగబాబుకు 2.50 లక్షల ఓట్లు వచ్చాయి. టీడీపీకి 4.15 లక్షల ఓట్లు వచ్చాయి. ఈలెక్కలను బట్టి చూస్తే, ఆ రెండు పార్టీలకు వచ్చిన ఓట్లు వచ్చినా రఘురామ కృష్ణం రాజు గెలుస్తారు. అలాగే, సామాజికంగా చూసినా నరసాపురంలో అయితే రాజులు (క్షత్రియులు) కాదంటే కాపులు . ఈ రెండు సామాజిక వర్గాల నుంచే ఎంపీ, ఎమ్మెల్యేలు గెలుస్తూ వచ్చారు. అందుకే, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీల మద్దతుతో ఆయన స్వతంత్ర అభ్యర్ధిగా బరిలో దిగాలనే నిర్ణయానికి వచ్చారు. అదలా ఉంటే, నరసాపురం ఉప ఎన్నిక నూతన రాజకీయ సమీకరణలకు శ్రీకారం చుడుతుందని అంటున్నారు. నర్సాపురం నుంచే వైసీపీ ప్రత్యర్ధి పార్టీల కూటమి పురుడు పోసుకుంటుందని, అంటున్నారు. యుద్ధమూ అక్కడి నుంచే మొదలవుతుందని అంటున్నారు, విశ్లేషకులు.

# పండుగకి జీతాలు వచ్చేనా

విజయవాడ, జనవరి 11, (న్యూస్ పల్స్)కొత్త పీఆర్సీ వచ్చింది. కొత్త ఏడాదిలో అంతా శుభారంభం అనుకున్నారు ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, వారి భ్రమలు అంతోనే తొలగిపోయాయి. సీఎం కుర్చీలో ఉన్నది జగనన్న కావడంతో.. ఉద్యోగులకు ఝలక్ తప్పడం లేదు. పీఆర్సీతో లెక్కల గారడీ చేసి.. ఉన్న జీతాన్ని తగ్గించి.. డీఏలతో మభ్య పెట్టారు ముఖ్యమంత్రి. పీఆర్సీ వాత-కోత నుంచి ఇంకా కోలుకోకముందే.. అప్పుడే పదో తేదీ వచ్చేసినా.. ఇప్పటికీ చాలామంది ఉద్యోగులకు జీతాలు రాలేదు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు పింఛన్లు పడలేదని.. గగ్గోలు మొదలైంది. దాదాపు 30 శాతానికిపైగా ఉద్యోగులకు, సగం మంది పెన్షనర్లకు వేతనాలు, పెన్షన్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి నెలా జీతాలు, పెన్షన్లకు 5,500 కోట్లు అవసరం. ఇందులో పెన్షన్ల రూపంలో రూ.1,500 కోట్లు, మిగిలినవి జీతాలు. ఈ నెల పెన్షన్లు ఇంకా 750 కోట్ల వరకు చెల్లించాలి. కానీ, ఖజానా ఖాళీగా ఉండటంతో కొత్త అప్పులకు కేంద్ర అనుమతి కోసం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఢిల్లీ బాటపట్టారు. సోమవారం ఎలాగైనా కేంద్ర ఆర్థికశాఖ అధికారులను ఒప్పించి అప్పులకు అనుమతి తీసుకుని.. మంగళవారం ఆర్‌బీఐ దగ్గర రాష్ట్రాల సెక్యూరిటీ వేలంలో పాల్గొన్ని అప్పులు తేవాలనేది వారి ఢిల్లీ పర్యటన లక్ష్యం. కేంద్రం కొత్త అప్పులకు అనుమతివ్వకపోతే తమ పరిస్థితి ఏమిటని ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అప్పు రాకపోతే ఈ నెల వేతనాలు, పెన్షన్లు అందవేమోనని హైరానా పడుతున్నారు.

# ఆర్టీసీ లో పెనాల్టీలు

**మాస్క్ తప్పనిసరి**

విజయవాడ, జనవరి 11, (న్యూస్ పల్స్)అసలే పండుగ సీజన్.. ఆపై కరోనా.. సరిగ్గా ప్రికాషన్స్ తీసుకోకపోతే వైరస్ బారిన పడాల్సిందే. ఈ క్రమంలోనే అధికారులు బహిరంగ ప్రదేశాల్లో తప్పనిసరిగా మాస్క్, భౌతిక దూరం పాటించాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు మాస్కులు ఖచ్చితంగా ధరించాలని.. ఒకవేళ లేకుంటే రూ. 50 జరిమానా విదిస్తారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం అవుతోంది. దీనిపై తాజాగా ఏపీఎస్ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. ఆర్టీసీ బస్సుల్లో మాస్క్ లేకుండా ప్రయాణించేవారికి ఫైన్‌లు విధించలేదని.. కేవలం బస్ స్టేషనలలో నిబంధనలు ఉల్లంఘించిన వారికి మాత్రమే జరిమానా విధించామని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. బస్ స్టేషన్లలో బస్సులకు అడ్డంగా బైకులు పెట్టడం, నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపినందుకు, బహిరంగ మూత్ర విసర్జన, బస్ స్టాండ్లలో మాస్కులు లేకుండా తిరగడం లాంటివి నియంత్రించడంలో భాగంగా అధికారులు ఫైన్స్ వేస్తున్నారని.. బస్సుల్లో మాస్క్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ఫైన్లు విధించడం లేదని చెప్పుకొచ్చారు. కాగా, రాష్ట్రంలో ఒమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. ఇతర ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా బస్సులో ప్రయాణించే ప్రతీ ఒక్కరూ మాస్క్ ధరించాలని బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పెరుగుతున్న కరోనా కేసులు

మళ్ళీ కరోనా మహమ్మారి కల్లోలం సృష్టిస్తోంది. రోజువారీ కేసులు భారీగా నమోదవుతూ ఆందోళన కలిగిస్తోంది. అంతేకాదు.. కరోనా పై పోరాటం చేయడంలో ముందున్న ఫ్రంట్ లైన్ వారియర్స్ ముఖ్యంగా వైద్య సిబ్బంది భారీగా కరోనా బారిన పడుతున్నారు. తాజాగా ఏపీలోని కర్నూలు జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. మెడికల్ కాలేజ్‌లో నలుగురు హౌస్ సర్జన్‌లతో పాటుగా పలువురు విద్యార్థులు కరోనా బారిన పడినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే..కర్నూలు జిల్లాలోని మెడికల్ కాలేజ్‌లో 50 మంది వైద్య విద్యార్థులకు, వైద్య సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించగా.. కాలేజీలో మొత్తం 15మంది వైద్య విద్యార్థులకు కరోనా సోకింది. నలుగురు హౌస్ సర్జన్‌లకు, 11మంది మెడికల్ స్టూడెంట్స్ కు కరోనా పాజిటివ్‌గా నిర్దారణ అయింది. ఈ 11 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మరో మరో 40 మంది వైద్య విద్యార్థుల నుంచి శాంపిల్స్ సేకరించిన వైద్య సిబ్బంది వాటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. కరోనా బారిన పడిన విద్యార్థులను ఐసోలేషన్ లో ఉంచి చికిత్సనందిస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో కూడా భారీగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. కొత్తగా 1,257 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 20,78,964కి చేరినట్టుగా వైద్య ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది. దేశ వ్యాప్తంగా చూస్తే మరణాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ.. భారీగా కొత్త కేసులు నమోదవుతూ భయాందోళన కలిగిస్తోంది.

# సంక్రాంతికి కరోనా.. ఆతిధ్యమేనా



కాకినాడ, జనవరి 11, (న్యూస్ పల్స్)ఉరుకుల పరుగుల జీవితాలు.. ఉ దయం లేచినప్పటి నుంచి రాత్రి నిద్రించే వరకు.. నిద్రలోనూ.. భవిష్యత్ కార్యచరణపై ఆలోచనలతో సాగిపోతున్న వేళ.. కనివిని ఎరుగని రీతిలో కరోనా మహమ్మారి దెబ్బకొట్టింది. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా ధాటికి ఎన్నో కుటుంబాలు కకావికలమయ్యాయి. కరోనా దెబ్బకు అగ్రరాజ్యమైన అమెరికా సైతం కరోనా ముందు మోకరిల్లింది అనడంలో అతిశయోక్తి లేదు. కరోనా కట్టడికి కోవిడ్ నిబంధనలు పెట్టి, ఆఖరికి ప్రజలందరి కాళ్లకు లాక్‌డౌన్‌తో బంధం వేసినా కరోనా అదుపులోకి రాలేదు. కరోనాను జయించే సంజీవిని కోవిడ్ టీకాలు పంపణీ కార్యక్రమం మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కరోనా కట్టడికి అడుగులు వేశాయి. దీంతో కరోనా రక్కసి రెక్కలు కట్ చేసినట్లుగా దేశంలో తగ్గుముఖం పట్టింది. అయితే కరోనా నుంచి కోలుకుంటున్నామని ఆనందపడేలోపే.. ఇటీవల దక్షిణాఫ్రికాలో వెలుగు చూసి కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ భారత్‌లోకి ప్రవేశించింది. దేశంలో ఒమిక్రాన్ వ్యాప్తితో తగ్గుముఖం పట్టిన కరోనా రక్కసి రెక్కలు మరోసారి చాస్తోంది. మొన్నటి క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలతోనే కరోనా కేసులు ఒక్కసారిగా భారీస్థాయిలో పెరిగిపోతున్నాయి. క్రిస్మస్‌కు ముందు దేశవ్యాప్తంగా 20 వేలలోపు ఉన్న కరోనా కేసులు ప్రస్తుతం 1.50 లక్షల పై చిలుకు నమోదవుతున్నాయంటే కరోనా తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థచేసుకోవచ్చు. అయితే గత రెండు సంవత్సరాలు కరోనా ప్రభావంతో అన్ని పండుగలు మొక్కుబడిగా జరుపుకున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈసారి కరోనా వచ్చినా.. ఒమిక్రాన్ వచ్చినా.. తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. తెలుగువారికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండుగల్లో సంక్రాతి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ పండుగ వస్తుందంటే చాలు.. దేశంలో ఏ చోట ఉన్నా.. అంతేందుకు ప్రపంచంలో ఏ చోటా ఉన్నా.. ఈ పండుగకు ఇంటికి చేరుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతుంటారు. ఎంతో ఆనందంగా అందరూ వేచిచూస్తున్న సంక్రాంతి పండుగ పట్టుమని పది రోజులు కూడా లేదు. ఈ సమయంలో ఒమిక్రాన్ వ్యాప్తి.. కరోనా కేసులు పెరగడం చూస్తుంటే.. ఈ సారి సంక్రాంతి తరువాత కరోనా కేసులు బీభత్సంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఏదేమైనా ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమైన అందరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బంధుమిత్రులతో సంక్రాంతి పండుగను జరుపుకోవాల్సిందే..

# ముగ్గు గని... జీవితాలలో కనిపించని వెలుగు

విశాఖపట్టణం, జనవరి 11, (న్యూస్ పల్స్)సుద్ద గని ఆ గ్రామానికి నిధి?తాతల నాటి నుండి కొన్ని కుటుంబాలకు జీవనోపాధి అదే. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో ముగ్గుకి ప్రాధాన్యత ఎక్కువ. గ్రామీణ ప్రాంతాలలో తెలతెలవారకముందే కళ్ళాపి జల్లి ముగ్గు వేయడం సనాతన ఆచారం. ముగ్గు పిండి తయారీకి పెట్టింది పేరైన బెన్నవోలులో ఇప్పుడేం జరుగుతోంది?విశాఖ జిల్లా చోడవరం మండలంలో మేలు రకం ముగ్గు పిండికి పెట్టింది పేరు బెన్నవోలు గ్రామం. గ్రామ సమీపంలో సుద్దగని కొండ ఉంది. ఈ గ్రామానికి చెందిన పల్లీలు జాతికి చెందిన కొన్ని కుటుంబాలు, సుద్దపిండి అమ్ముకునే జీవనం సాగిస్తుంటాయి. శ్రమే వీరి వృత్తికి పెట్టుబడి. బెన్నవోలు గ్రామానికి అనుకొని ఉన్న కొండను సుద్దగని అని పిలుస్తారు. తెల్లవారుజామున సుమారు రెండు కిలోమీటర్ల కొండ ఎక్కి అక్కడున్న సుద్దరాయిని సేకరిస్తారు. గునపంతో తవ్వి ముడిసరకును బస్తాలలోకి నింపి, సైకిల్ మీద గ్రామానికి తరలిస్తారు. పెద్ద పెద్దగా ఉన్న సుద్దరాయిని చితక్కొట్టి, తారు రోడ్డు మీద ఆరబోస్తారు.రోడ్డుపై వెళ్లే వాహనాల ద్వారా బాగా తొక్కించి, ఎండబెట్టిన దానిని జల్లించిన ముగ్గు పిండిని బస్తాలకు నింపుతారు. ఈ పిండినే ఊరూరా తిరిగి అమ్ముకొని జీవనోపాధి సాగిస్తుంటారు. తమ ఇంటి దగ్గర బస్తా ముగ్గు పిండిని అమ్మితే 150 రూపాయలు, గ్రామాలకు పోయి అమ్మితే 500 రూపాయల వరకు గిట్టుబాటు అవుతుందంటున్నారు అమ్మకందారులు. కొన్ని ఊళ్లల్లో అయితే వస్తు మార్పిడికి ముగ్గు పిండి ఇస్తారు. డబ్బులకే కాకుండా బియ్యానికి సరిపడా ముగ్గుపిండిని ఇస్తారు అమ్మకం దారులు. పండగలు, పబ్బాలకు అయితే, ఇక్కడి ముగ్గు పిండికి మంచి గిరాకీ ఉంటుంది.

# దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 9.5 శాతం : మాజీ సీఈఏ



న్యూఢిల్లీ : భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9.5 శాతం రేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) అరవింద్ వీరమణి చెప్పారు. ప్రభుత్వ వ్యయం, ఎగుమతులు పెరిగినట్లు తెలిపారు. అయితే కోవిడ్-19 మహమ్మారి కారణంగా ప్రైవేటు వినియోగ రంగం ఇంకా కోలుకోలేదని తెలిపారు. భారత దేశ జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధి రేటు ప్రస్తుతం సానుకూలంగా ఉందన్నారు. ఉద్యోగాల వృద్ధి రేటు వెనుకంజలో ఉందని తెలిపారు.సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ)లు సమ్మిళిత వృద్ధికి చాలా ముఖ్యమని చెప్పారు. ఆధునిక ఎంఎస్ఎంఈలు కార్పొరేట్ రంగంతో పోటీ పడటానికి సంపూర్ణ అవకాశాలు ఉండాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి అధికంగా ఉంటుందని, సుమారు 9.5 శాతం వరకు ఉండవచ్చునని చెప్పారు. ఈ దశాబ్దం (ఈజ21-ఈజ30) సగటు వృద్ధి సుమారు 7.5 శాతం (+/- 0.5 శాతం) ఉండవచ్చునని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి ప్రభావం ఆర్థిక వ్యవస్థ కోలుకోవడంపై పడిందన్నారు. పన్నుల సంస్కరణలు రావాలని తెలిపారు. పారిశ్రామిక రంగ సంస్థ ఖఊఆఅఅఎ నిర్వహించిన వర్చువల్ సమావేశంలో అరవింద్ మంగళవారం మాట్లాడారు. ఇదిలావుండగా ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 9.2 శాతం ఉండవచ్చునని అంచనా. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7.3 శాతం అనే విషయం తెలిసిందే. భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 9.5 శాతానికి తగ్గించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) 2021లో భారత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 9.5 శాతం అని తెలిపింది. అదేవిధంగా వచ్చే ఏడాది ఈ వృద్ధి రేటు 8.5 శాతం అని అంచనా వేసింది.

# మైనర్ల పెళ్లి ఆపై ఆత్మహత్య

గుంటూరు జనవరి 11, (న్యూస్ పల్స్) గుంటూరు జిల్లా తెనాలిలో దారుణం జరిగింది. మూడు రోజుల క్రితం ఇద్దరు మైనర్లు ప్రేమ వివాహం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు యువతిని ఇంటికి తీసుకెళ్లారు. దీంతో మనస్తాపం చెందిన అబ్బాయి ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అబ్బాయి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# కారు బీభత్సం

**ఇద్దరికి తీవ్రగాయాలు**

ఏలూరు జనవరి 11, (న్యూస్ పల్స్) ఏలూరులో కారు బీభత్సం సృష్టించింది. డివైడర్?కు ఒకవైపు నుంచీ మరో డివైడర్ వైపు కారు దూసుకెళ్లింది. నడిరోడ్డుపై యువకులు ఓవర్ స్పీడ్?తో మద్యం మత్తులో కారు నడిపారు. బైక్?లపై వెళ్తున్న ఇద్దరిని ఢీకొట్టుకుంటూ కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ముగ్గురు యువకులను మాచవరం పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారైనట్లు పోలీసులు తెలిపారు.

# ఆత్మకూరు పోలీసు స్టేషన్ పై దాడి..

**మరో తొమ్మిదిమంది అరెస్టు**

కర్నూలు జనవరి 11, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పై దాడి ఘటనలో మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితులను ఆత్మకూరు న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. , వీరిలో వెలుగోడు కు చెందిన ఏడుగురు సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్. డి. పి. ఐ) కు చెందిన సభ్యులు ఉన్నారని అయన తెలిపారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి జనవరి 11, (న్యూస్ పల్స్) తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, అదనపు ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అదనపు ఈవో ఎవి. ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించినట్లు చెప్పారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, వైకుంఠ ఏకాదశి దర్శనానికి వచ్చే భక్తులకు దర్శనం, వసతి సౌకర్యావంతంగా కల్పించేందుకు మంగళవారం (నేడు) గదులను కేటాయించడం లేదని చెప్పారు. భక్తులు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ వైకుంఠ ద్వారా దర్శనం చేసుకుని టిటిడికి సహకరించాలని ఆయన పునరుద్ఘాటించారు. కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 11 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు.

# శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ



తిరుపతి జనవరి 11, (న్యూస్ పల్స్)అలిపిరి శ్రీవారి పాదాల మండపంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం శ్రీవారికి తిరుపతికి చెందిన భక్తుడు టి వి మనోహర్ కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పించారు. గత 23 సంవత్సరాలుగా స్థానిక సరోజినీ దేవి రోడ్డు కు చెందిన శ్రీవారి భక్తుడు మనోహర్,ఆయన కుటుంబ సభ్యులు వైకుంఠ ఏకాదశి, ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని శ్రీవారికి, భోగ శ్రీనివాసమూర్తి, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి, శ్రీగోదాదేవి అమ్మవారికి, పెరియాళ్ వారికి, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు

**వైభవంగా జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...**

సమర్పిస్తున్నారు. మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ అనంతరం ఈ పట్టు వస్త్రాలను టిటిడి స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవో రాజేంద్రుడు, ఏ ఈ ఓ రవి కుమార్ రెడ్డి లకు అందించారు.ఈ కార్యక్రమంలో పాదాల మండపం అర్చక స్వాములు శ్రీనివాస మూర్తి సుధా స్వామి, బందరు శ్రీనివాసులు, బద్రీనాథ్, పరిచారిక భరద్వాజ్, ఇన్స్పెక్టర్ దేవేంద్ర, షరాబు సుధాకర్, ఆర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. వైభవంగా జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ.. రానున్న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయం తరహాలోనే అలిపిరి శ్రీవారి పాదాల మండపం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాలతో పాటు ఉప ఆలయాల్లో స్థానిక డిప్యూటీ ఈవో రాజేంద్రుడు ఆధ్వర్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం అర్చక స్వాములు ఆలయ గర్భాలయంలో ప్రత్యేక లేపనం ద్వారా గోడలను శుద్ధి చేశారు.. పసుపు కుంకుమ నామం పచ్చ కర్పూరం పన్నీరు చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో లేపనం తయారుచేసి అన్ని ఆలయాల్లోని గర్భాలయ గోడలకు లేపనం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో రాజేంద్రుడు మాట్లాడుతూ గురువారం వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం ఐదు గంటల నుంచే ప్రత్యేక వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# ఆత్మకూరు ఘటనలో ఎమ్మెల్యేనే ప్రధాన ముద్దాయి



ఆత్మకూరు జనవరి 11, (న్యూస్ పల్స్)ఘటనలో ప్రధాన ముద్దాయిలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులేనని బిజెపి ఎపి అధ్యక్షుడు సోమువీర్రాజు ఆరోపించారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి ప్రధాన ముద్దాయి. మా పార్లమెంట్ అధ్యక్షుడి వాహనాన్ని పోలీసు స్టేషన్ లో నే దగ్గం చేసి ఆయన పైన హత్యా ప్రయత్నం చేశారు. శ్రీకాంత్ రెడ్డి ని చంపేస్తున్నామని మా కార్యకర్తలను బెదిరించారు...మా వద్ద రికార్డ్స్ ఉన్నాయి. ఆత్మకూరు పోలీసులు 150 మంది వచ్చారని అంటుంటే డిజిపి 50 మందే వచ్చారనడం హాస్యాస్పదం. పోలీసులే రక్షించి మళ్లీ అతని పైనే 307 ఎలా కడతారని ప్రశ్నించారు. వైసిపి ది మతతత్వ ప్రభుత్వం. పోలీసువ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు..ఆత్మకూరు లో 144 సెక్షన్ ఎత్తివేయాలి. అంజాద్ భాషా, ఎమ్మెల్యేలు 144 సెక్షన్ ఉండగా వెళ్లారు. వారిపైన కేసులు పెట్టకపోతే మేం ఆత్మకూరు వస్తాం. హిందువుల మధ్య మసీదు ఎలా

**బీజేపీ ఛీఫ్ సోము వీర్రాజు**

కడతారు..మసీదు నిర్మాణానికి అనుమతులు లేవని ఎస్ పి చెప్పారు. మరి ఎమ్మెల్యే ఎలా మద్ధతిస్తారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే ఇక ప్రభుత్వం పై చెడుగుడు ఆడతాం. బిజెపి నేతలపై కేసులు ఉపసంహరించుకోవాలి లేకపోతే ఇక తాడో పేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. సినిమా టిక్కెట్ల ధరలు తగ్గించినోళ్లు ఇసుక, సిమెంట్ ధర ఎందుకు తగ్గించరు. మేం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తాం..రవాణా చార్జీలు మాత్రమే వసూలు చేస్తాం..ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తాది..సిమెంట్ 220 రూపాయలకే ఇస్తాం..మీరెందుకు తగ్గించరు. మేం అధికారంలోకి వస్తే 1400 రూపాయలకు ధాన్యం కొని 40 రూపాయలకే ఇస్తాం..రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.బంగారం మాదిరి ఇసుక అన్ని చోట్లా ఎందుకు అమ్మరు. సినిమా టిక్కెట్లను తగ్గించే అధికారం ప్రభుత్వానికి లేదు. ఇతర వాటిపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టదు. ధరలు తగ్గించి ప్రజలను ఆదుకోవడానికే మేం అధికారంలోకి రావాలని అనుకుంటున్నాం. రాష్ట్రంలో గనులు ఆక్రమించుకోవడం పరిపాటిగా మారిపోయిందని అన్నారు. గనులు, గ్రానైట్ లన్నీ ఆంధ్రప్రదేశ్ జాతికి ఇస్తాం..జాతికి ఇవ్వకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాలు దోచేసుకుంటుంటేనే అప్పుల పాలు అవుతున్నాం. వైఎస్, ఆయన తండ్రి గనులను తవ్వేశారు. 2014 తర్వాత ప్రజలు మాకు ఓటేసినా వెయ్యకున్నా రాష్ట్ర ప్రజలందరికి కరెంట్ ఇచ్చాం. ధాన్యం కొనుగోలులో పెద్ద స్కాం నడుస్తోందని అన్నారు. పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వామరాజు సత్యమూర్తి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర వెంకట శివన్నారాయణ, బిజెపి నేత లక్ష్మీ పతిరాజా తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్, రైల్వేస్టేషన్ కిట కిట



హైదరాబాద్, జనవరి 11, (న్యూస్ పల్స్)ఒకవైపు కోవిడ్ ప్రమాద ఘంటికలు. మరోవైపు కలిసొచ్చిన సంక్రాంతి సెలవులు. నగరవాసులు బతుకుజీవుడా అంటూ పల్లెబాట పడుతున్నారు. పిల్లలకు సెలవులు మొదలవడంతో సొంతూరుకు ప్రయాణాలు పెరిగాయి. పది రోజుల పాటు ఊరిలో ప్రశాంతంగా ఉండవచ్చనే ఉద్దేశంతో చాలా మంది తరలివెళ్తున్నారు. సంక్రాంతి తర్వాత వైరస్ తగ్గుముఖం పట్టవచ్చనే ఆశావహ దృక్పథంతో బయలుదేరుతున్నారు. దీంతో నగరంలోని రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా కనిపించాయి. నగర శివార్లలోని పలు కూడళ్లు సైతం ప్రయాణికులతో పోటెత్తాయి. బస్సులు, ప్రైవేట్ వాహనాలతో పాటు చాలామంది సొంత వాహనాలపై తరలి వెళ్లారు. ఒక్కసారిగా పెరిగిన వాహనాలతో నగరంలోని అనేక ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. మరో వారం రోజుల పాటు సంక్రాంతి ప్రయాణాల రద్దీ కొనసాగే అవకాశం ఉంది. కొంతకాలంగా తప్పనిసరి ప్రయాణాలు, సాధారణ రాకపోకలతో కనిపించిన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లలో ఒక్కసారిగా రద్దీగా పెరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి, బెంగళూరు, పాట్నా, ముంబై తదితర ప్రాంతాలకు బయలుదేరిన రైళ్లలో రిజర్వేషన్ బోగీలతో పాటు జనరల్ బోగీలు సైతం కిక్కిరిశాయి. సాధారణ రోజుల్లో సుమారు 1.8 లక్షల మంది రాకపోకలు సాగిస్తుండగా శనివారం మరో 25 వేల మంది అదనంగా బయలుదేరినట్లు రైల్వే అధికారులు అంచనా వేశారు. ఏపీ, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లతో పాటు, ఉత్తరాది రైళ్లలోనూ రద్దీ పెరిగింది. ఏపీ వైపు వెళ్లే అన్ని బస్సులు ప్రయాణికులతో నిండుగా బయలుదేరాయి. మహాత్మాగాంధీ, జూబ్లీ, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది.ఽ సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెగ్యులర్ బస్సుల్లోనే ఎక్కువ మంది తరలివెళ్లారు. ఒకటి, రెండు రోజుల్లో పండుగ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు ఆర్టీసీ అధికారుల అంచనా. మరోవైపు నగర శివార్లలోనూ అనూహ్యంగా రద్దీ పెరిగింది. ఉప్పల్ క్రాస్‌రోడ్స్, ఎల్‌బీనగర్, మెహిదీపట్నం, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ తదితర ప్రాంతాల నుంచి దూరప్రాంతాలకు రాకపోకలు పెరిగాయి. బస్సులు, ప్రైవేట్ వాహనాలతో పాటు చాలా మంది సొంత బైక్‌లు, కార్లలో ఊళ్లకు బయలుదేరారు.వాహనాల రాకపోకలు ఒక్కసారిగా పెరగడంతో నగరంలోని అనేక చోట్ల ట్రాఫిక్ ర ద్దీ నెలకొంది. ఉప్పల్? వరంగల్, సికింద్రాబాద్?బేగంపేట్, అమీర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్?ఎల్‌బీనగర్, మెహిదీపట్నం, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో వాహనాల రద్దీ చోటుచేసుకుంది.

# పెరిగిన ధరలతో భారమైన ప్రజల బతుకులు

**అధిక ధరలపై నిరసన వ్యక్తం చేసిన టిడిపి నాయకులు**

**రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేత**

తుగ్గలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజల జీవితాలు భారం అయ్యాయని తుగ్గలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ఫ్లెక్సీలు మరియు ప్లకార్డులతో పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని నిరసన వ్యక్తం చేసి,రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకటరాముడు చౌదరి తదితర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు విడతలుగా విజృంభించిన కరోనా మహమ్మారి కారణంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోయి సామాన్య ప్రజానీకం జీవనం అత్యంత దుర్భరంగా తయారైందని,ఈ నేపథ్యంలో ధరలను అదుపుచేసి పేదవాడికి అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గోరుచుట్టుపై రోకటిపోటులా రకరకాల పన్నులు విధించడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో పేదవాడికి మూడుపూటలా పట్టెడన్నం దొరకని పరిస్థితులు నెలకొన్నాయని వారు తెలియజేశారు.దీనికితోడు ఇంటి పన్ను, చెత్తపన్ను,కరెంటు ఛార్జీల పెంపు,మరుగుదొడ్డి పన్ను,ఓటీఎస్ ల పేరుతో ప్రభుత్వం ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తోందని,అంతంత మాత్రంగా ఉన్న ప్రజల ఆదాయాన్నంతా ప్రభుత్వం పన్నుల రూపంలో గుంజుకోవడంతో సామాన్యుడు బతుకుబండి లాగడం భారంగా మారిందని వారు తెలియజేశారు.మరోవైపు దేశంలో మరెక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సిమెంట్, ఇసుక ధరలను పెంచడంతో నిర్మాణ రంగం కుదేలై కార్మికులు రోడ్డునపడి,129 అనుబంధ రంగాలు దెబ్బతిన్నాయని వారు తెలియజేశారు. అన్నదాత ఎన్నడూ లేనివిధంగా పంట నష్టాలు చవిచూసి అప్పులపాలయ్యారని,ఆపత్కాల సమయంలో రూ.5లకు కడుపునిండా తిండిపెట్టే అన్నా క్యాంటీన్లు సైతం ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా మూసేసి పేదవాడి పొట్టగొట్టిందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు.రాష్ట్రంలో సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సమయంలో పండగపూట పేదవాడు పస్తులుండకూడదన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం క్రిస్మస్,సంక్రాంతి,రంజాన్ తోఫాలను అందించగా,గత రెండున్నరేళ్లుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ కానుకలను రద్దు చేసిందని వారు ప్రజలకు తెలియజేశారు.ప్రస్తుత పరిస్థితిలో రోజువారీ జీవనం గడపడమే కష్టసాధ్యంగా మారిందని,కావున ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం నిత్యావసర ధరలను తగ్గించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తు రెవెన్యూ అధికారులకు వారు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,వెంకట స్వామి,కొత్తూరు శివ రాముడు, ఎద్దులదొడ్డి శీను,వెంకటపతి,రాతన ఈరమ్మ, మామిళ్ల కుంట తిమ్మప్ప,శభాష్ పురం శ్రీరాములు,పకీరప్ప,అక్బర్,రామా నాయుడు, మారెళ్ళ మునెప్ప మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ముద్రగడ మరో లేఖ

కాకినాడ, జనవరి11, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ప్రజలకు ఓ లేఖ రాశారు. ఆ లేఖలో పలు విషయాలను ప్రస్తావించారు. జగ్గంపేట ప్రజలకు ముద్రగడ రాసిన లేఖలో.. ఇటీవల తన లేఖపై వస్తున్న కామెంట్స్‌కు కౌంటర్ ఇచ్చారు. ఈ మధ్య నేను రాసిన లేఖలకు చాలా మంది పెద్దలు భుజాలు తడుముకుంటున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి దళిత,బీసీ నాయకులు మూడవ ప్రత్యామ్నాయం గురించి చర్చిస్తున్నారు. మా కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల్‌ఓల ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తోంది. ముఖ్యమంత్రి అవుతానంటే కోట్లు ఖర్చు పెట్టే స్నేహితులున్నారు. అలా ఖర్చు చేసి పదవులు సంపాదించుకోవడం నాకు ఇష్టం లేదు. ఈ మధ్య భుజాలు తడుముకునే వారు సోషల్ మీడియాలో బూతులు తిడుతున్నారు. ప్రముఖుల గురించి ఒక మాట రాస్తే తప్పుగా చిత్రీకరిస్తున్నారు.వారి పోస్టింగులకు బెదిరిపోయి పారిపోతాను అనుకుంటున్నారేమో, ఎట్టి పరిస్థితుల్లో బెదరను అంటూ లేఖలో చెప్పుకొచ్చారు ముద్రగడ. ప్రజలకు చేసే సేవలో ఎప్పుడూ ఫలితం ఆశించని మనిషినండి. ప్రయత్నాలు విఫలం లేక సఫలం కావచచు. నేను ఎన్ఆర్ఐని కాదు.. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టాను. బంతిని ఎంతగట్టిగా కొడితే అంత స్పీడుగా పైకిలేస్తుంది.. నాకున్న బలమైన ఆలోచనలు మీరు తిడుతున్నారని వదిలిపెట్టను, ఎవరి కోసం త్యాగం చేయను. నా న్యాయమైన ఆలోచనలు, అభిప్రాయాలు అమలు చేయవద్దని చెప్పడానికి ఎవరికి హక్కు లేదండి అంటూ లేఖలో పేర్కొన్నారు.

# వైసీపీ ఉగ్రవాదపార్టీ...

**ఏపీని తాలిబన్లుగా పాలిస్తున్నారు:విష్ణువర్ధన్ రెడ్డి**

కర్నూలు: వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌ను ఆఫ్ఘనిస్తాన్‌గా మార్చారన్నారు. ఆంధ్రాను తాలిబాన్లుగా పాలిస్తున్నారని... వైసీపీ ఉగ్రవాదపార్టీ అని వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు, డిప్యూటీ సీఎంల రూపంలో పాలిస్తున్నారని.... ఇది ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటన్నారు. ఆత్మకూరు ఘటన రెండు వర్గాల మధ్య జరిగింది కాదన్నారు. వైసీపీ, బీజేపీ మధ్య జరిగిన సంఘటన అని తెలిపారు. వైసీపీ నేతలను కేసు నుంచి తప్పించేందుకు మత ఘర్షణలుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఎస్డీఎఫ్ రూపంలో ఉగ్రవాదమూకలు పని చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం జగన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మధ్య జరిగిన చర్చలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వైసీపీ కేంద్ర ఆఫీస్ సూచనాలతోనే ఆత్మకూరులో దాడులు చేశారన్నారు. ఆత్మకూరుకు వెళ్లకుండా టీడీపీ నేతలను అడ్డుకున్నవాళ్ళు డిప్యూటీ సీఎంను ఎందుకు పంపారని ప్రశ్నించారు. ఐపీసీని వైసీపీగా మార్చేస్తారా అని నిలదీశారు. ఆత్మకూరు ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ పులులు ఢిల్లీలో పిల్లులు అంటూ విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# ఆత్మకూరు పట్టణంలో జరిగిన సంఘటన లో అందరూ కూడా సమన్వయం పాటించాలి



నంద్యాల జనవరి 11 ( విభారె) :-నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ ఆత్మకూరు లో జరిగిన మజీద్ విషయంలో జరిగిన గొడవలు మనం గమనిస్తే దేశవ్యాప్తంగా కూడా బీజేపీకి చెందిన వారు వారి రాజకీయ పబ్బం గడుపు కోవడానికి ప్రజలను రెచ్చగొడుతూ కులాల మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే పద్ధతి ఏ మాత్రం మంచిది కాదని ఎవరు ఏ విధంగా ప్రజలు మాత్రం సమన్వయం పాటించాలని కోరారు. అపోహలకు వెళ్లకుండా న్యాయ పోరాటానికి

## ఏపి సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు

సిద్ధపడాలని ఇటువంటి సంఘటనలు పాల్పడ కూడదు అని అన్నారు. ఈ రోజు ఎంతో మంది యువత చెప్పుడు మాటలు విని వారి జీవితాలను పాడుచేసుకోవద్దు అని అన్నారుఆలిండియా మిలీనియం ప్రధాన కార్యదర్శి జిఎం గౌస్ మాట్లాడుతూఆత్మకూరు మసీదు నిర్మాణంలో లో జరిగిన గొడవలకు ప్రధాన కారణం అయినటువంటి వారిని శిక్షించాలని కొద్దిమంది వారి రాజకీయ జీవితం కొరకు మతాలు కులాలు మధ్యన విధ్వంసాలు సృష్టించి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అటువంటివారిని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా కూడా బిజెపి ప్రభుత్వం వారి రాజకీయ భవిష్యత్తు కొరకు ప్రజల ను రకరకాలుగా రెచ్చగొడుతూ గొడవలు సృష్టిస్తున్నారని అన్నదమ్ముల గా పెరుగుతున్న ప్రజల మధ్య గొడవలు సృష్టించిన వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లో లో సేవాదళం రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పసుపులఅజయ్ కుమార్, ఆలిండియా మిలీనియం కార్యదర్శి జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# 36 వార్డు లో సిమెంటు రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

## అలాగే మీ పేరు మీద ఉన్న శిల్ప నగర కాలనీల్లో సిమెంట్ రోడ్లు వేయండి

నంద్యాలజనవరి 11 ( విభారె):- నంద్యాల పట్టణంలో 36 వార్డు లో మంగళవారం నాడు . 24,50,000 రూపాయలతో లక్షల తో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రవి చంద్ర కిశోర్ రెడ్డి మరియు వార్డు కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మహాబున్నిసా ,మునిసిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ . మునిసిపల్ కమిషనర్ వెంకటకృష్ణ అధికారులు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. అలాగే మీ పేరుతో ఉన్న శిల్ప నగర కాలనీల్లో ఇలాంటి సిమెంటు రోడ్లు వేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు ఈ కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని మరియు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఇక్కడ నివసించాలంటే చాలా భయం భయంగా ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున తమరు శిల్ప నగరం మీద దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. .

# ఏకాదశిలలో అత్యంత విశిష్ట మైనది వైకుంఠ ఏకాదశి



నంద్యాల జనవరి 11 ( విభారె):- నంద్యాల పట్టణంలో కోదండరామాలయం లో వెలసిన ఏడుకొండలవాడు వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ భగవత్ సేవ సమాజ్ ఆధ్వర్యంలో 13-1-2022 వ తేదీన గురువారము విశేష దివ్యాఅబిశేకం 12 - 01 గంటల వరకు జరుపబడును. ఉదయం 6-గంటల నుంచి స్వామి వారి దివ్య దర్శనం ప్రారంభం అగును. అత్యంత విశేషమైన ఈ పర్వదినమును భక్తాదుల సహయ సహకారములతో ప్రతి ష్టాత్మకముగా అలంకార ప్రియునికి మునుపెన్నడు చేయని విశేష అలంకరణ తో స్వామి వారిని దర్శించుకోవచ్చని తెలిపారు . వైకుంఠం ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా . ఉత్తర ద్వార దర్శనం పూల తోరణం. వైకుంఠ ద్వార పూల తోరణం. ప్రత్యేక వస్త్రాలంకరణ. ప్రత్యేక పూలంగి సేవ. లడ్డూ పడి సేవ. ఉత్సవ మూర్తులకు విశేష అలంకార సేవ. ప్రత్యేకంగా లక్ష తులశి మాలలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరం లో శంఖముల సమూహంగా స్వామి వారికి విశేష అలంకరణ సేవలు జరుపబడతాయని కమిటీ సభ్యులు తెలిపారు. కర్ఫ్యూ నేపథ్యంలో 12-1-2022 వ తేదీ జరుగుతున్న ఏకాదశి గడియల్లో జరుగు తున్న పూజలు ఏకాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలు చూడ టానికి నంద్యాల సిటికేబుల్ వారు ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు.

# అశాస్త్రీయ పిఆర్సి ఫిట్మెంట్ ను వ్యతిరేకిస్తూ ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన



ఎమ్మిగనూరు జనవరి 11 ( విభారె):, ఎమ్మిగనూరు పట్టణంలో పిఆర్సి పై అశు తోష్ మిశ్రా కమిటీ సమర్పించిన శాస్త్రీయ నివేదికను తుంగలో తొక్కి చీఫ్ సెక్రెటరీ రూపొందించిన అస్తవ్యస్త నివేదిక ఆధారంగా ప్రకటించిన లోపభూయిష్ట ఫిట్మెంట్ ను, అప్రజాస్వామిక విధానంలో అమలు చేయనున్న పిఆర్సి విధివిధానాలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 10, 11వ తేదీలలో పాత తాలూకా కేంద్రాల యందు నిరసన ప్రదర్శనకు రాష్ట్ర శాఖ పిలుపు ఇవ్వగా అందులో భాగంగా ఈరోజు ఎమ్మిగనూరు తహసిల్దార్ కార్యాలయం ముందు ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ రవికుమార్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ ను రద్దు చేసి తీరాలని, 30 శాతానికి తగ్గకుండా ఫిట్మెంట్ నివ్వాలని, హెచ్ ఆర్ ఎ స్లాబులను 8 /16 కాకుండా 12/14.5/20/30 శాతాలు గానే కొనసాగించాలని కోరారు. పెన్షనర్ల అసోసియేషన్ పక్షాన సంఘీభావం తెలుపుతూ ఏపీ వీరన్న గారు మాట్లాడుతూ కపాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బాధ్యులు మాదన్న గారు ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీన పరుస్తూ ఇచ్చిన మెమో 172 ను మరియు ఉా నెం 85 లను రద్దుచేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎమ్మిగనూరు విఆర్ఓ అసోసియేషన్ పక్షాన సంఘీభావం తెలుపుతూ పిఆర్సి అమలు పేరుతో బకాయిపడ్డ డిఏ లన్నిటిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. అనంతరం మండల తహశీల్దారు వారికి మెమోరాండం సమర్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఖాసింజి, పాండురంగ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, ఎమ్మిగనూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రాఘవరెడ్డి, రాఘవేంద్ర లు, నందవరం మండలాధ్యక్షులు ప్రసాద్, మంత్రాలయం మండల అధ్యక్షులు బసవరాజు, పెద్దకడబూరు మండల అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మహిళా కార్యకర్తలు సునీత, కళావతి, నరసమ్మ, సోమేశ్వరి, గౌతమి, పద్మ, హేమంత్, పరుశురాం, జట్టప్ప, ధనరాజు, వీరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# "స్వామి వివేకానంద స్ఫూర్తి నేషనల్ అవార్డ్స్ ప్రధానం

నెల్లూరు జనవరి 11 ( విభారె): వినాయకుని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్ఫూర్తి నేషనల్ అవార్డ్స్ ప్రధానం చేశారు .ప్రఖ్యాత భారతీయ తత్వవేత్త స్వామి వివేకానందుడని వక్తలు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులోని రేబాల లక్ష్మి నరసారెడ్డి స్మారక భవనం (టౌన్ హాల్) నందు నేషనల్ యూత్ డే సెలెబ్రేషన్ సందర్భంగా సమాజసేవకులకు "స్వామి వివేకానంద స్ఫూర్తి నేషనల్ అవార్డ్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొడతాల సత్యనారాయణ, బి. కామేశ్వర రావు, లయన్. డా"ఆర్. ఎమ్. వేలు, డాక్టర్ లలితా షిర్డీశ, బి. శ్రీమన్నారాయణ, ఎమ్. రాజేష్, కటారి సుబ్బారావు, పంజాల ఐలయ్య, రాసపుత్ర రజని, పూనపాటి బాలాజీ,



మాచిరాజు రమేష్ రాజు, ఎ. శ్రీనివాసులు, తుపాకుల బుజ్జమ్మ, దొడ్డాజు విజయనిర్మల, ఎన్. బాలగంగాధర్ తిలక్, సి. హెచ్. సాయి చైతన్య లకు అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ. ఎమ్. డి. అబ్దుల్ సుభాన్, కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య, ఎస్. వి. రమేష్ బాబు, తమ్మినేని పాండు, మురళీమోహన్ రాజు, బత్తిన సాయి కుమార్ రెడ్డి, టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'బంగార్రాజు' వెనుక ఇంట్రెస్టింగ్ స్టోరీ



హాలీవుడ్ లో ఒక సినిమా తీయాలంటే స్క్రిప్ట్ దానికి సంబంధించిన లొకేషన్స్ సీజీ వర్క్ కోసం ఏళ్లు పడుతూ వుంటుంది. అంతా సిద్ధమయ్యాక మూవీ షూటింగ్ ని పక్కా ప్లాన్ ప్రకారం తక్కువ టైమ్ లోనే పూర్తి చేస్తుంటారు. ఇక కొన్ని చిత్రాల నిర్మాణానికి ఎంత ప్లాన్ చేసుకున్నా ఏళ్లు పడుతూ వుంటుంది. మన తెలుగులోనూ కొన్ని చిత్రాల కథలకు నెలలు పడితే దాన్ని పూర్తి చేయడానికి రెండు మూడేళ్లు పడుతోంది. 'బాహుబలి' ఆర్ ఆర్ ఆర్ చిత్రాలకు ఇదే తరహాలో మూడేళ్లు పట్టిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు పూర్తి భిన్నంగా 'బంగార్రాజు'షూటింగ్ జరిగినట్టుగా తెలుస్తోంది. ఈ మూవీకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ స్టోరీ ఒకటి తాజాగా బయటికి వచ్చింది. ఈ చిత్ర కథ కోసం ఏళ్లు పడితే తీయడానికి కేవలం నెలలు మాత్రమే పట్టింది. వివరాల్లోకి వెళితే.. 2016లో సంక్రాంతి కి 'సోగ్గాడే చిన్నినాయన' విడుదలై అనూహ్య విజయాన్ని సాధించింది. ఈ మూవీ విడుదలై దాదాపు ఐదేళ్లవుతోంది. అంటే అప్పుడే 'బంగార్రాజు'కు బేసిక్ ఐడియాని అనుకున్నారు. అంతే కాకుండా ప్రీక్వెల్ ని వీలైనంత త్వరలోనే చేయానలని అనుకున్నారు కూడా. అదే ఏడాది 'బంగార్రాజు' గురించి ప్రకటించారు కూడా. కానీ ఈ మూవీకి సంబంధించిన స్క్రిప్ట్ పక్కాగా రాకపోవడంతో ప్రతీ ఏడాదీ వాయిదా పడుతూ వచ్చింది. దీంతో ఈ మూవీ సెట్స్ పైకి రావడానికి ఆరేళ్ల సమయం పట్టింది. ఈ చిత్ర కథ రాస్తూనే దర్శకుడు కల్యాణ్ కృష్ణ ... నాగచైతన్యతో 'రారండోయ్ వేడుక చూద్దాం' రవితేజతో 'నేలటిక్కెట్టు' చిత్రాలు చేశారు. సీనియర్ రైటర్ సత్యానంద్ వెర్షన్ లమీద వెర్షన్ లు మార్చి మార్చి రాస్తే కానీ 'బంగార్రాజు' ఫైనల్ డ్రాఫ్ట్ సిద్ధం కాలేదు. ఫైనల్ డ్రాఫ్ట్ సంతృప్తికరంగా వుండటంతో గత ఏడాదే నాగార్జున గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసి సినిమాని సెట్స్ పైకి తీసుకెళ్లారు. ఇలా స్క్రిప్ట్ కే ఐదేళ్ల సమయం పడితే సినిమా పూర్తి చేయడానికి కేవలం నాలుగంటే నాలుగు నెలల సమయం పట్టడం విశేషం. గత ఏడాది జూలైలో షూటింగ్ మొదలుపెట్టిన చిత్ర బృందం డిసెంబర్ కి పూర్తి చేశారు. ఇక షూటింగ్ ని రాకెట్ స్పీడుతో పూర్తి చేసినట్టే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఫినిష్ చేసి ముందుగా ప్లాన్ చేసుకున్న ప్రకారమే జనవరి 14న విడుదల చేస్తున్నారు. కథ కోసం ఐదేళ్లు శ్రమించిన టీమ్.. సినిమా షూటింగ్ కి కేవలం నాలుగు నెలలు తీసుకోవడంతో క్వాలిటీగా తీశారా..? .. ఇన్నేళ్లు కష్టపడి వండిన కథలో ఏ మాత్రం మెరుపులున్నాయి... ఎలాంటి ప్రత్యేకతలున్నాయా? అని అంతా ఆరాతీస్తున్నారు. ఈ విషయం తెలిసిన అభిమానులు మాత్రం ఈ సీజన్ 'బంగార్రాజు'దే సెలబ్రేషన్స్ కి రెడీ అయిపోతున్నారు.

# యంగ్ హీరో లైనప్ వింటే షాకవ్వాల్సిందే

టాలీవుడ్ మార్కెట్ స్థాయి పెరిగిపోవడంతో కొత్త తరహా చిత్రాలొస్తున్నాయి. అంతుకు తగ్గట్టే యంగ్ హీరోలు కూడా లైమ్ లైట్ లోకి వచ్చేస్తున్నారు. కొత్త తరహా కాన్సెప్ట్ చిత్రాలతో ప్రేక్షకులని ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మునుపెన్నడూ లేనంతగా వరుస ఆఫర్లతో షాకిస్తున్నారు. ఇప్పుడు ఇదే



తరహాలో యంగ్ హీరో 'సైలెంట్ స్టార్'గా పేరు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం వరుస క్రేజీ చిత్రాల లైనప్ తో షాకిస్తున్నాడు. మనోడి లైనప్ చూస్తే అంతా షాక్ కు గురి కావాల్సిందే. వివరాల్లోకి వెళితే.. కిరణ్ అబ్బవరం ఎలాంటి సినిమా నేపథ్యంలేని ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు. అతను నటించిన తొలి చిత్రం 'రాజా వారు రాణిగారు'. ఈ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ రాయలసీమ కుర్రోడు తొలి చిత్రంతోనే మంచి గుర్తింపుని సొంతం చేసుకున్నాడు. ఆ తరువాత చేసిన 'ఎస్. ఆర్ కల్యాణ్ మండపం' మ్యూజికల్ గా ఎంత పాపులర్ అయింతో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆ మధ్య విడుదలైన ఈ మూవీ కిరణ్ అబ్బవరంకు మంచి విజయాన్ని అందించడమే కాకుండా మంచి టేస్ట్ వున్న హీరోగా గుర్తింపుని తెచ్చిపెట్టింది. ప్రియాంక జవాల్కర్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో సాయి కుమార్ తండ్రి పాత్రలో నటించారు. కిరణ్ అబ్బవరం సాయి కుమార్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలిచారు. ఈ మూవీ ఇచ్చిన జోష్ తో కిరణ్ అబ్బవరం మొత్తం పది సినిమాలు కమిట్ కావడం పలువురు యంగ్ హీరోలని షాక్ కు గురిచేస్తోంది. సమ్మతమే సెబాస్టియన్ 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలతో పాటు మైత్రీ మూవీమేకర్స్ కోడిరామకృష్ణ కూతురు నిర్మించబోయే మూవీ దిల్ రాజు సినిమా సితార వారితో సినిమా..ఏషియన్ వారితో సినిమాజ.. ఇలా దాదాపు పది చిత్రాలని లైన్ లో పెట్టాడు కిరణ్ అబ్బవరం. ఇందులో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న'వినరో భాగ్యము విష్ణు కథ' కూడా వుంది. ఈ లైనప్ చూసిన వారంతా ఈ స్థాయిలో క్రేజీ బ్యానర్ లలో వరుసగా సినిమాలు చేసిన హీరో ఎవరూ లేరని ఆ విషయంలో కిరణ్ అబ్బవరం రికార్డు సాధించినట్టే నని ఇండస్ట్రీ వర్గాల్లో చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా ఈ క్రేజీ బ్యానర్ లలో కిరణ్ అబ్బవరం చేస్తున్న పది చిత్రాల్లో ఏ మూడు సినిమాలు హిట్టయినా మనోడి దశ తిరిగి పోతుందని కిరణ్ అబ్బవరం ఇండస్ట్రీలో కొత్త స్టార్ గా మారడం ఖాయమని చెబుతున్నారు. నిజమే అతని లైనప్ చూసిన యంగ్ హీరోలే షాకవుతూ ఇదే లైనప్ నాయనా అని చర్చించుకుంటున్నారట.

# టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ మిస్సింగ్..!

సాధారణంగా ఇండస్ట్రీలో ఒక దర్శకుడు హిట్ సినిమా తీసాడంటే.. వెంటనే స్టార్ హీరోలు - అగ్ర నిర్మాతలు అడ్వాన్స్ లు ఇవ్వడానికి రెడీగా ఉంటారు. అదే స్టార్ డైరెక్టర్ అయితే వాళ్ళకుండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే చాలా మంది దర్శకులు క్రేజ్ ఉన్నప్పుడే క్యాష్ చేసుకోవాలని.. వెంటనే నెక్ట్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు తీసుకెళ్లడమే కాదు.. వరుస సినిమాలు కమిట్ అవుతూ ఉంటారు. అయితే కారణాలు ఏవైనా ప్రస్తుతం టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్స్ అందరూ మిస్సింగ్ అవుతున్నారు. హిట్ సినిమా ఇచ్చి కూడా చాలా మంది దర్శకులు తదుపరి సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురాలేకపోతున్నారు. రాజమౌళి - కొరటాల శివ - త్రివిక్రమ్ శ్రీనివాస్ - పూరీ జగన్నాథ్ - వంశీ పైడిపల్లి - హరీష్ శంకర్.. ఇలా చెప్పుకుంటూపోతే దాదాపు అగ్ర దర్శకులందరూ ఈ జాబితాలోకి వస్తారు. దర్శకధీరుడు రాజమౌళి విషయానికొస్తే.. కెరీర్ ప్రారంభం నుంచీ సినిమా సినిమాకు ఎక్కువ గ్యాప్ తీసుకుంటారనే సంగతి తెలిసిందే. వెండితెర మీద విజువల్ వండర్స్ ఆవిష్కరించే మిస్టర్ పర్ఫెక్ట్ జక్కన్న.. చివరగా 2017 సమ్మర్ లో 'బాహుబలి 2' చిత్రాన్ని విడుదల చేశారు. అప్పటి నుంచి 'ఆర్. ఆర్. ఆర్' సినిమా మీదనే వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమా అనేక వాయిదాల తర్వాత ఎట్టకేలకు జనవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తుందనుకుంటుండగా.. కరోనా థర్డ్ వేవ్ కారణంగా మరోసారి పోస్ట్ పోన్ అయింది. అగ్ర దర్శకుడి సినిమాని మళ్ళీ ఎప్పుడు రిలీజ్ చేస్తారో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఫిక్షనల్ పీరియాడికల్ డ్రామా బయటకు వస్తే మహేష్ బాబు స్క్రిప్ట్ మీద రాజమౌళి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. 2018 వేసవిలో 'భరత్ అనే నేను' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కొరటాల శివ.. ఇప్పటి వరకు మరో చిత్రాన్ని ఆడియన్స్ కు చూపించలేకపోయారు. 'సైరా నరసింహా రెడ్డి' సినిమాతో బిజీగా ఉన్న చిరంజీవి వల్ల కొంతకాలం ఖాళీగా ఉంటే.. కోవిడ్ వచ్చి కొరటాల రెండేళ్ల సమయాన్ని తినేసింది. ఫైనల్ గా 'ఆచార్య' సినిమా రెడీ అయింది.. 2022 ఫిబ్రవరిలో రిలీజ్ అనుకుంటుండగా.. ఇప్పుడు మళ్లీ థర్డ్ వేవ్ దెబ్బేసే పరిస్థితి కనిపిస్తోంది. పాన్ ఇండియా సినిమాలతో సంబంధం లేకుండా ఈ చిత్రాన్ని ఇప్పుడే రంగంలోకి దింపాలనుకున్నా.. కొరటాలకి ఆ ఛాన్స్ కూడా లేదని టాక్ వినిపిస్తోంది. కారణం మ్యాట్నీ మూవీస్ వారు ఖిఖిఖి టీమ్ తో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఆ సినిమా రిలీజ్ అయిన తరువాతే 'ఆచార్య' ను విడుదల చేయాల్సి ఉంటుందట. ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ తో తన రెండో చిత్రాన్ని ప్రారంభించాలని దర్శకుడు వేచి చూస్తున్నారు. ఇక కొరటాల నిర్మాతగా సత్యదేవ్ తో చేస్తున్న సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ లో అడుగుపెట్టింది. మొత్తం మీదరీజన్స్ ఏవైనా హిట్టిచ్చిన తర్వాత కూడా సీనియర్ డైరెక్టర్ చాలా కాలం ఖాళీగా ఉండాల్సి వచ్చింది.'అల వైకుంఠపురములో' వంటి విజయవంతమైన సినిమా తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ మరో చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లలేకపోయారు. ఆ మధ్య సితార బ్యానర్ లో ఎన్టీఆర్ తో ఓ మూవీ అనౌన్స్ చేసారు. త్వరలోనే స్టార్ట్ అవుతుందని అనుకుంటుండగా.. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిందని అనౌన్స్ చేశారు. ఇదే క్రమంలో మహేష్ బాబుతో త్రివిక్రమ్ హ్యాట్రిక్ సినిమాని ప్రకటించారు.

# వికెట్ పడగొట్టాడు.. మాస్క్ ధరించాడు.. వీడియో వైరల్

పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రౌఫ్ బిగ్‌బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. గీలాంగ్ వేదికగా మంగళవారం పెర్త్ స్కాచర్స్‌తో మెల్‌బోర్న్ స్టార్స్ తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన పెర్త్‌స్కాచర్స్‌కు మెరుపు ఆరంభం లభించింది. తొలి రెండు ఓవర్లలో ఏకంగా 21 పరుగులు వచ్చాయి. ఈ క్రమంలో ఇన్నింగ్స్



మూడో ఓవర్ వేసిన హరీస్ రౌఫ్ బౌలింగ్‌లో ఓపెనర్ పీటర్సన్ వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో వికెట్ సాధించిన హరీస్ రౌఫ్ వెరైటీ సెలబ్రేషన్‌ను జరుపుకున్నాడు. కోవిడ్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ.. శాని టైజర్‌తో చేతులు శుభ్ర పరుచుకోవడం, మాస్క్ ధరించడం వంటివి మైదానంలో రౌఫ్ చేసి చూపించాడు. కాగా ఈ ఘటనకు సంబంధించిన వీడియోను బిగ్‌బాష్ లీగ్ మేనేజ్మెంట్ ట్విటర్‌లో షేర్ చేసింది. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే రౌఫ్ కన్న ముందు దక్షిణాఫ్రికా స్పిన్నర్ తబ్రైజ్ షమ్సీ ఇటువంటి సెలబ్రేషన్లు జరుపుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మెదట బ్యాటింగ్ చేసిన పెర్త్ స్కాచర్స్ 196 పరుగుల భారీ స్కోరు సాధించింది. పెర్త్ బ్యాటర్లలో ఎవాన్స్(69),టర్నర్(47) పరుగులతో టాప్ స్కోరర్‌లుగా నిలిచారు.

## ఐపీఎల్‌లో ఆ జట్టుకు ఆడనున్న రషీద్ ఖాన్!

ఐపీఎల్‌లో కొత్త ఫ్రాంచైజీలుగా లక్నో, అహ్మదాబాద్ అవతరించిన సంగతి తెలిసిందే. కాగా ఇరు ఫ్రాంచైజీలకు మెగా వేలానికి ముందు ముగ్గురు ఆటగాళ్లను ఎంపిక చేసుకునే అవకాశం బీసీసీఐ కల్పించింది. ఈ క్రమంలో ఎంపిక చేసుకునే ఆటగాళ్ల జాబితాను జనవరి 31లోపు సమర్పించాలి. ఇప్పటికే లక్నో ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ నియమించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అదే విధంగా స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్‌తో కూడా



లక్నో ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరపుతున్నట్లు తెలుస్తోంది. అయితే రషీద్‌తో మరో ఫ్రాంచైజీ అహ్మదాబాద్ కూడా సంప్రదింపులు జరపుతున్నట్లు సమాచారం. ఒకవేళ లక్నో రషీద్ ఖాన్‌ను దక్కించుకోవడంలో విఫలమైతే.. మార్కస్ స్టోయినిస్, కగిసో రబడాలను మరో ఆప్షన్‌గా ఉంచుకున్నట్లు తెలుస్తోంది. కాగా అహ్మదాబాద్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా, కేకేఆర్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ పేర్లు వినిపిస్తున్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190